www.peoplesdairy.in

RNI NO: TEL/TEL/2009/28544

# పీపుల్స్ డైరీ

PEOPLES DAIRY

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా వినూత్న శైలిలో దూసుకెళ్తూ, సంచలనాలకు కేరాఫ్‌గా మారిన 'పీపుల్స్‌డైరీ' దినపత్రికలో పనిచేయుటకు

జిల్లాల వారీగా స్టాఫర్లు కావలెను

తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు ఉన్న అభ్యర్థులు క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి...

9493019044, 9618509859

పీపుల్స్ డైరీ

సంపుటి : 15 | సంచిక : 02 | Vol : 15 | Issue : 02 | Editor : KONDAPARTHI KIRAN | CELL:9493019044 | కరీంనగర్, ఆదివారం 27 ఏప్రిల్ 2025 | Karimnagar, Sunday 27 April 2025 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 | వెల రూ : 4-00 | Pages : 08 | Price : 4-00

గులాబీ సంబురం

# రజతోత్సవ సభకు వేళాయె



- నేడే ఓరుగల్లులో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
- చరిత్రలో నిలిచిపోయేలా ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు
- 1200 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో సభా ప్రాంగణం
- 154 ఎకరాల్లో ప్రధాన వేదిక
- వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ స్థలం కేటాయింపు
- రాష్ట్రం నుంచి లక్షలాదిగా తరలిరానున్న జనం
- పార్టీ శ్రేణుల్లో పండుగ వాతావరణం
- కేసీఆర్ ప్రసంగంపైనే అందరి దృష్టి

2వ పేజీలో..

# కర్రెగుట్టల్లో నెత్తుటి ప్రవాహం



- భారీ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు మృతి!
- పార్టీకి భారీ ఎదురుదెబ్బ
- ఇంకా కొనసాగుతున్న ఆపరేషన్
- మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్
- హెలీక్యాప్టర్లు, డ్రోన్ల సహాయంతో బాంబుల వర్షం

పీపుల్స్‌డైరీ-క్రైం బ్యూరో : తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్ట ప్రాంతంలో భద్రతా బలగాలు మావోయిస్టుల నిర్మూలన కోసం భారీ ఆపరేషన్ చేపట్టాయి. నాలుగు రోజులుగా కొనసాగుతున్న కూంబింగ్‌లో ఇప్పటికే 38 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. హెలికాప్టర్లు, డ్రోన్ల సహాయంతో భద్రతా దళాలు దాడులు చేస్తున్నారు. కర్రెగుట్టను మూడువైపులా ముట్టడి చేసి మావోయిస్టులకు పారిపోవడానికి మార్గం లేకుండా చేశారు. 10 వేల మంది భద్రతా సిబ్బంది ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉన్న కర్రెగుట్ట ప్రాంతంలో మావోయిస్టుల నిర్మూలన లక్ష్యంగా భద్రతా బలగాలు రహస్యంగా ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. గత నాలుగు రోజులుగా కూంబింగ్ కార్యకలాపాలు కొనసాగుతుండగా.. ఆపరేషన్ వివరాలను ఛత్తీస్‌గఢ్, తెలంగాణ పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలిసింది. ఇప్పటి వరకు లభించిన సమాచారం ప్రకారం.. దాదాపు 38 మంది మావోయిస్టులు మృతి చెందారు. భద్రతా బలగాలు అధునాతన ఆయుధాలు, సాటిలైట్‌లు, డ్రోన్ల సహాయంతో ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. హెలికాప్టర్లతో గగనతలంలో నుంచి మావోయిస్టుల మీద బాంబుల వర్షం కురిపిస్తున్నారు. కర్రెగుట్ట ప్రాంతాన్ని మూడువైపులా చుట్టుముట్టిన భద్రతా దళాలు మావోయిస్టులకు తప్పించుకునే మార్గం లేకుండా (మిగతా 2లో...)

# దేశం విడిచి వెళ్లండి

## నలుగురు పాకిస్థానీయులకు నోటీసులు..
## 24 గంటల డెడ్‌లైన్..
## హైదరాబాద్‌లో హై అలర్ట్..



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్‌లో నివసిస్తున్న నలుగురు పాకిస్థానీయులను రేపటిలోగా నగరం విడిచి వెళ్లాలని పోలీసులు నోటీసులు జారీ చేశారు. వీరు షార్ట్ టర్మ్ వీసా, ఎస్టీవీ హోల్డర్లుగా గుర్తించబడ్డారు. హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దేశవ్యాప్తంగా భద్రతా చర్యలు ముమ్మరం చేసిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా ఉన్నాయని భావించవచ్చు. హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న నలుగురు పాకిస్థానీయులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. షార్ట్ టర్మ్ వీసా, ఎస్టీవీ (స్టే వీసా) కలిగి ఉన్న ఈ నలుగురు వ్యక్తులు రేపటిలోగా హైదరాబాద్ నగరాన్ని విడిచి వెళ్లాలని పోలీసులు ఆదేశించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థాన్ జాతీయులు నివసిస్తున్నారు. వీరిలో నలుగురు స్వల్పకాలిక వీసాలపై, స్టే వీసాలపై ఇక్కడ ఉంటున్నట్లు గుర్తించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా నలుగురికి తక్షణమే నగరం విడిచి వెళ్లాలని పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇక మిగిలిన వారికి లాంగ్ టర్మ్ వీసాలు ఉన్నట్లు తెలుస్తోంది. (మిగతా 2లో...)

# హైదరాబాద్ శివారులో అగ్నిప్రమాదం

## 30 గుడిసెలు దగ్ధం, రోడ్డున పడ్డ పేదలు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : హైదరాబాద్ శివారులోని కుంట్లూరులో శనివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రావి నారాయణరెడ్డి కాలనీలో పేదలు నివసిస్తున్న గుడిసెల్లో మంటలు చెలరేగడంతో 30కి పైగా గుడిసెలు దగ్ధమయ్యాయి. గ్యాస్ సిలిండర్లు పేలడంతో మంటలు తీవ్రంగా వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అధికారులు నిరాశ్రయులైన వారికి సహాయం అందిస్తున్నారు. హైదరాబాద్ నగర శివారు హయత్‌నగర్ పరిధిలోని కుంట్లూరులో శనివారం (ఏప్రిల్ 26న) రోజు మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రావి నారాయణరెడ్డి కాలనీ సమీపంలో ఉన్న పేదలు నివసిస్తున్న గుడిసెల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలకు తోడు.. (మిగతా 2లో...)



# పదేళ్లలో రాజకీయాలు ఎంతగానో మారిపోయాయి

- పాత తరం రాజకీయం అంతరించింది
- రాహుల్ గాంధీ
- ముగిసిన భారత్ సమ్మిట్..



2వ పేజీలో..

# రజతోత్సవ సభకు వేళాయే...

- నేడే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
- చరిత్రలో నిలిచిపోయేలా ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు
- 1200 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో సభా ప్రాంగణం
- 154 ఎకరాల్లో ప్రధాన వేదిక
- వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ స్థలం కేటాయింపు
- రాష్ట్రం నుంచి లక్షలాదిగా తరలిరానున్న జనం
- పార్టీ శ్రేణుల్లో పండుగ వాతావరణం
- కేసీఆర్ ప్రసంగంపైనే అందరి దృష్టి




పీపుల్స్‌డైరీ-పొలిటికల్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) అవతరించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్‌లోని ఎల్కతుర్తిలో నేడు నిర్వహించే రజతోత్సవ సభను ప్రతిష్టాత్మకంగా భావించి పెద్దఎత్తున ఏర్పాట్లు పూర్తిచేశారు. లక్షలాది మంది ప్రజలు హాజరయ్యే ఈ సభ కోసం రికార్డు స్థాయిలో విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సభలో కేసీఆర్, కేటీఆర్ కీలక ప్రసంగాలు చేయనుండగా.. భవిష్యత్ ప్రణాళికలను వివరించనున్నట్టు తెలుస్తోంది. ఈ సభ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపనుంది. మరి ఈ సభ విశేషాలేంటో ఓసారి తెలుసుకుందాం... ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలంగాణ సాధనే ధ్యేయంగా 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి.. ఎన్ని అడ్డంకులు, మరెన్ని అవహేళనలు ఎదురైనా ఉద్యమమే ఊపిరిగా, రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న ఆశనే శ్వాసగా పోరాడి చివరకు అనుకున్న లక్ష్యాన్ని ముద్దడింది తెలంగాణ రాష్ట్ర సమితి. ప్రత్యేక రాష్ట్ర సాధనే ప్రధాన లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ని స్థాపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన టీఆర్ఎస్.. రాష్ట్రం సిద్ధించిన తర్వాత.. ఒక్కసారి కాదు రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. కాగా.. 2022లో టీఆర్ఎస్‌ను పార్టీ అధినేత కేసీఆర్.. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో.. రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేలా ప్లాన్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ చరిత్రలోనే అతిపెద్ద బహిరంగ సభగా నిలిచిపోయేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో నేడు (ఏప్రిల్ 27న) నిర్వహించనున్నారు. ఈ సభకు లక్షలాదిగా ప్రజలు తరలిరానుండగా.. బీఆర్ఎస్ పార్టీ రికార్డుస్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ సభ బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో ఒక ముఖ్యమైన సందర్భంగా ఆ పార్టీ నేతలు అభివర్ణిస్తున్నారు.

ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాలన్న లక్ష్యంతో రికార్డు స్థాయి ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు. 154 ఎకరాల్లో ప్రధాన వేదికను ఏర్పాటు చేశారు. 500 మంది ముఖ్యనేతలు కూర్చునేలా భారీ వేదికను రూపొందించారు. 1,059 ఎకరాల్లో వాహనాల పార్కింగ్ కోసం విశాలమైన స్థలాన్ని కేటాయించారు.

వేసవి తీవ్రత దృష్ట్యా.. సభకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 10 లక్షల వాటర్ బాటిళ్లు, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లను సిద్ధం చేశారు. 6 అంబులెన్స్‌లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేశారు. పార్కింగ్ నిర్వహణ కోసం 2,000 మంది వాలంటీర్లు నిరంతరం పని చేయనున్నారు. అంతేకాదు.. విద్యుత్ అంతరాయం కలగకుండా 250 జనరేటర్లను ఏర్పాటు చేయటం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న కరెంట్ మీద నమ్మకం లేకనే.. ఇలా 250 జనరేటర్లు ఏర్పాటు చేసుకున్నట్టు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కామెంట్ చేయటం గమనార్హం.

ఈ సభకు తెలంగాణ నలుమూలల నుంచి లక్షలాదిగా ప్రజలు తరలిరానున్నట్టు పార్టీ నేతలు చెప్తున్నారు. గులాబీ జెండాలు, పార్టీ శ్రేణుల నినాదాలతో వరంగల్ నగరం మార్మోగనుంది. ఇప్పటికే.. జనసమీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టిన గులాబీ పార్టీ అందుకు తగ్గట్టుగానే.. 3000 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది పార్టీ. అన్ని జిల్లాల నుంచి జనాలను వరంగల్ సభకు తీసుకొచ్చేలా ఈ బస్సులను ఉపయోగించనున్నారు. ఈ బస్సులే కాకుండా.. డీసీఎంలు, ట్రాక్టర్లు, కార్లు, వ్యాన్లు ఇలా వేల సంఖ్యలో ప్రైవేటు ట్రావెల్స్‌లతో జనాలను తరలించనున్నారు. కాగా.. ఈ సభ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపనుంది.

ఈ సభలో పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక ప్రసంగాలు చేయనున్నారు. అయితే.. చాలా రోజులుగా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన గులాబీ బాస్.. ఆయా జిల్లాల నేతలతో చర్చలు జరుపుతున్నప్పటికీ.. తెలంగాణ ప్రజలనుద్దేశించి మాట్లాడింది మాత్రం పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే. ఇక.. అప్పటి నుంచి రాష్ట్రంలో చాలా మార్పులు చోటుచేసుకున్న నేపథ్యంలో.. కేసీఆర్ చేయబోయే ప్రసంగం గురించి రాష్ట్ర ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన, పథకాల అమలు, కాంగ్రెస్ నేతల విమర్శలు ఇలా అన్నింటిపై కేసీఆర్ ఎలా స్పందించబోతున్నారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదే సమయంలో.. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా, భవిష్యత్తులో పార్టీ అనుసరించాల్సిన ప్రణాళికలను కూడా ఇదే వేదిక నుంచి కేసీఆర్ వివరించనున్నట్టు తెలుస్తోంది.

# కర్రెగుట్టల్లో నెత్తుటి ప్రవాహం

(మొదటి పేజీ తరువాయి)

చేశాయి. ఈ ఆపరేషన్‌లో దాదాపు 10 వేల మంది భద్రతా సిబ్బంది మోహరించగా.. అడవి ప్రాంతాల్లో కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల నుంచి బలమైన ప్రతిఘటన ఎదురైనప్పటికీ భద్రత దళాలు సమర్థవంతంగా ముందుకు సాగుతున్నాయి. కాల్పులు, బాంబుల ధ్వని కారణంగా సరిహద్దు గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. భద్రతా బలగాల భారీ దాడితో మావోయిస్టు శిబిరాలు ధ్వంసమైనట్లు తెలిసింది. కాల్పుల్లో మృతి చెందిన మావోయిస్టుల వివరాలు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. కాగా, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా సరిహద్దుల్లో కర్రెగుట్టల అటవీ ప్రాంతం ఉంటుంది. గత కొన్ని వారాలుగా కర్రెగుట్టల ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. అంతేకాకుండా, వారు కొత్తగా రిక్రూట్‌మెంట్లు చేస్తున్నట్లు, విధ్వంసక చర్యలకు పాల్పడేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు కూడా సమాచారం ఉంది. ఈ నేపథ్యంలో భద్రతా బలగాలు సంయుక్తంగా ఈ కూంబింగ్‌ను నిర్వహిస్తున్నాయి. తెలంగాణ పోలీసుల ప్రత్యేక బలగాలు (గ్రేహౌండ్స్), కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఛత్తీస్‌గఢ్ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, రెండు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో ఈ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. భద్రతా బలగాలు కర్రెగుట్టల అటవీ ప్రాంతంలోకి పలు బృందాలుగా చొచ్చుకెళ్లాయి. అడుగడుగునా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మావోయిస్టులకు సంబంధించిన ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో దాదాపు 38 మంది మరణించగా.. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.



# దేశం విడిచి వెళ్లండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ చర్య కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా.. దేశంలోని ఇతర నగరాల్లో కూడా ఇలాంటి తనిఖీలు, నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దేశంలోని పాకిస్థానీయులందరూ తిరిగి వాళ్ల దేశానికి వెళ్లాలని హెచ్చరికలు జారీ చేసింది. అయితే.. వీసా నిబంధనలు , ఇతర కారణాల వల్ల కొంత సమయం పట్టే అవకాశం ఉంది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఆ దాడిలో అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం యావత్ దేశాన్ని శోకసంద్రంలో ముంచింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసింది. ఈ దాడిలో పాకిస్తాన్ హస్తం ఉందన్న అనుమానాలు బలపడుతుండటంతో.. దేశ రాజకీయాల్లో వేడి రాజుకుంది. ఈ నేపథ్యంలో.. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా తాము మద్దతుగా ఉంటామని అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో ప్రకటిస్తున్నాయి. ఈ విషయంలో రాజకీయ భేదాలు పక్కనపెట్టి దేశ భద్రతకు ప్రాధాన్యమివ్వాలని నేతలు పిలుపునిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ అంశంపై స్పందించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా భారత్ కఠినంగా వ్యవహరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్ విషయంలో కేంద్రం తీసుకునే ఏ చర్యకైనా తమ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని ఆయన స్పష్టం చేశారు. దేశ భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కూడా పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత్ తీసుకునే చర్యలు పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించేలా ఉండాలని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. 'తుపాకీ పట్టినోడు చివరకు ఆ తుపాకీకే బలికాక తప్పదు' అని ఆయన హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని అంతమొందించడానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఈ దిశగా తీసుకునే చర్యలు పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం నేర్పుతాయని ఆయన అన్నారు.

# హైదరాబాద్ శివారులో అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

బలమైన వేడి గాలులు కూడా వీస్తుండటం కారణంగా మంటలు వేగంగా వ్యాపించడంతో క్షణాల్లోనే 30కి పైగా గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి.

ఈ ప్రమాదంలో కొన్ని గుడిసెల్లో ఉన్న గ్యాస్ సిలిండర్లు పేలడంతో మంటలు మరింత తీవ్రంగా ఎగిసిపడ్డాయి. పేలుళ్ల శబ్దాలు విని స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో అర్థంకాక ప్రజలు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న హయత్‌నగర్ అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే.. గుడిసెలు ఒకదానికొకటి ఆనుకుని ఉండటంతో మంటలను పూర్తిగా నియంత్రించడానికి సమయం పట్టే అవకాశం ఉంది. భారీగా ఎగిసిపడుతున్న మంటలను చూసి స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్ లేదా ఇతర కారణాల వల్ల ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఏమిటనేది విచారణ అనంతరం తెలుస్తుంది. ప్రమాదం జరిగిన తీరుపై పోలీసులు స్థానికులను ఆరా తీస్తున్నారు. ఈ దుర్ఘటనలో ఆస్తి నష్టం భారీగా ఉంటుందని తెలుస్తోంది. చాలా మంది పేద ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ ప్రమాదం కారణంగా నిరాశ్రయులైన వారికి సహాయం అందించేందుకు స్థానిక అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వారికి తాత్కాలిక ఆశ్రయం మరియు ఆహారం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పాకిస్థాన్ కు బిగ్ షాక్..

## పేలిన పాకిస్థాన్ యుద్ధ విమానం

**పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ :** పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న సమయంలో పాకిస్థాన్ లో కీలక పరిణామం చోటుకుంది. లాహెూర్ లోని ఎయిర్ పోర్టులో పాకిస్థాన్ ఆర్మీ విమానంలో మంటలు చెలరేగాయి. ల్యాండ్ అయిన సెకన్లలోనే ఆర్మీ విమానం టైర్లో మంటలు చేలరేగి పేలుడు సంభవించింది. దీంతో ప్రయాణికులు భయంతో పరుగులు తీశారు. పాకిస్థాన్ విన్యాసాలు చేస్తుండగా ఈ ఘటన జరిగింది. వెంటనే ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను ఆర్పి వేశారు. దీంతో లాహెూర్ ఎయిర్ పోర్టుకు విమానాలను రద్దు చేశారు. రన్ వే మొత్తం దగ్ధమైనట్లు సమాచారం. దీంతో రన్ వేను పూర్తిగా మూసివేశారు. అయితే ఈ ప్రాంతంలో దట్టమైన పొగలు అలుముకున్నాయి. దీంతో ఊపిరాడక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పహల్గాం ఉగ్రదాడితో భారత్ పాకిస్థాన్ పై సంచలన నిర్ణయాలు తీసుకున్న క్రమంలో ఇలాంటి ఘటన జరగడం మూలిగే నక్కపై తాటిపండు పడినట్లేగా నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే పహల్గాం ఉగ్రదాడితో కఠినమైన నిర్ణయాలు తీసుకుంది భారత్. ఇప్పటికే భారత్- పాకిస్థాన్ మధ్య ఉన్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత ప్రభుత్వం రద్దు చేసింది. నీటిని తక్షణమే నిలిపి వేస్తున్నట్లు ప్రకటించింది. 1960లో ఇండస్ వాటర్ ట్రీటీ ద్వారా భారత్, పాకిస్థాన్ ల మధ్య ఈ ఒప్పందం ఏర్పడింది.సింధూ నదీ జలాలు ఈ ఒప్పందం ఆధారంగా ఇరు దేశాలు పంచుకుంటాయి. అయితే తాజాగా ఈ ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంతేకాక పాకిస్థాన్ పై చర్యల్లో భాగంగా పంజాబ్‌లోని అటారీ- వాఘా సరిహద్దును మూసివేస్తున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. భారత్ లో శాంతి నెలకొల్పేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు పాకిస్థానీ ప్రజలకు వీసాలు రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక పాకిస్థాన్ ప్రజలకు వీసాలు జారీ చేసేది లేదని స్పష్టం చేసింది. గతంలో ఇచ్చిన వీసాలను కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

# పదేళ్లలో రాజకీయాలు ఎంతగానో మారిపోయాయి

- పాత తరం రాజకీయం అంతరించింది
- రాహుల్ గాంధీ
- ముగిసిన భారత్ సమ్మిట్..

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** దేశంలో పాత తరం రాజకీయం అంతరించిపోయిందన్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఇప్పుడంతా మోడ్రన్ రాజకీయం నడుస్తోందన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ సమ్మిట్ సక్సెస్ అయిందన్నారు. హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన భారత్ సమ్మిట్ ముగిసింది. రెండో రోజు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ అన్నారు. ఇందు కోసం అనేక పథకాలను తీసుకొచ్చామన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నామన్నారు. వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నామని వివరించారు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామన్నారు. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసన్నారు. అలాగే దావోస్, అమెరికా, జపాన్ సహా పలు దేశాల్లో పర్యటించి 2.5 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించామన్నారు. దీని ద్వారా యువతకు ఉద్యోగాలు రానున్నాయి. తెలంగాణలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్. ప్రపంచవ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. పదేళ్ల క్రితం ఉన్న రాజకీయాలకు ఇప్పటికీ ఎంతో తేడా ఉందన్నారు. పాతతరం రాజకీయం అంతరించిపోయిందని, ఇప్పుడంతా మోడ్రన్ రాజకీయం నడుస్తోందని తెలిపారు. చట్టసభల్లో విపక్షాలకు మాట్లాడే అవకాశం రావడం లేదన్నారు రాహుల్. విపక్ష పార్టీలు ప్రపంచవ్యాప్తంగా అణిచివేతను ఎదుర్కొంటున్నాయన్న రాహుల్.. విపక్షాల వాదన వినిపించేందుకు కొత్త వేదికలు వెతుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పుడు సమస్యల పరిష్కారానికి ప్రజలే మార్గం చూపిస్తున్నారని.. నేతలు కూడా ఆ మార్గంలోనే నడవాలని సూచించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సమ్మిట్‌లో పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతలు, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. బహుళత్వం, వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితి కాలంలో ఆర్థిక న్యాయం, న్యాయం, ప్రపంచ శాంతిపై సదస్సులో చర్చలు జరిగాయి.






# యుద్ధానికి సిద్ధం

- ఇండియన్ ఆర్మీ సంచలన ప్రకటన
- దేనికీ భయపడం, ఏదీ మిమ్మల్ని ఆపలేదు,
- యుద్ధ విన్యాసాలు, పరాక్రమాలు మాధ్యమాల్లో షేర్
- వైరల్ అవుతున్న దృశ్యాలు

**పీపుల్స్‌డైరీ-నెట్‌వర్క్ :** జమ్ముకశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దేశవ్యాప్తంగా ప్రజలు ప్రతీకార జ్వాలతో రగిలిపోతున్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ను దెబ్బకు దెబ్బ తీయాలన్న కసితో భారత ప్రభుత్వం ఉంది. సరిహద్దుల్లో పరిస్థితి నివురు గప్పిన నిప్పులా ఉంది. యుద్ధం ఏ క్షణమైనా మొదలయ్యే అవకాశం ఉన్నట్లు నిఘా వర్గాలు వెల్లడిస్తున్నాయి. భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టంగా మారింది. అటు ప్రధాని మోదీ ఇటీవల మాట్లాడుతూ ఉగ్రవాదులను మట్టిలో కలిపేస్తామని తేల్చి చెప్పారు. ఇప్పటికే పాకిస్థాన్ పై సంచలన నిర్ణయాలు తీసుకుని ఆ దేశాన్ని అష్టదిగ్బంధనం చేసింది. సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు,అధికారులు తగ్గింపు, సార్క్ దేశాల వీసా రద్దు,అటారీ-వాఘా బోర్డర్ మూసివేత, ఎక్సర్ సైజ్ ఆక్రమన్.. తదితర చర్యలు చేపట్టి పాకిస్థాన్ ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. అయితే తాజాగా పాకిస్థాన్ తో యుద్ధం పై ఇండియన్ ఆర్మీ సంచలన పోస్ట్ పెట్టింది. ఎప్పుడైనా సిద్ధం అంటూ సిగ్నల్ ఇచ్చింది. పాకిస్థాన్ తో ఏ క్షణమైనా యుద్ధం జరగొచ్చు అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్న క్రమంలో భారత ఆర్మీ ఈ పోస్ట్ పెట్టడం సంచలనంగా మారింది. ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాం అని సైనికులు, జవాన్ల యుద్ధ విన్యాసాలు, పరాక్రమాల దృశ్యాలను షేర్ చేసింది. ఈ మేరకు ఆ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. భారత ఆర్మీ పోస్ట్ ప్రకారం.. " దేనికీ భయపడం, ఏదీ మిమ్మల్ని ఆపలేదు, ఏ భూభాగం మాకు దూరం కాదు, క్లిష్టమైనది కాదు, ఎప్పుడూ యుద్ధానికి సిద్ధమే' అని పేర్కొంది. ఇప్పటికే యుద్ధానికి తాము సిద్ధం అంటూ నేవీ అధికారులు కూడా పోస్ట్ పెట్టారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు తూర్పు నావికాదళం సిద్ధంగా ఉందని అధికారులు స్పష్టం చేశారు. ఇక అంతకుముందే పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడిపై ఆయన స్పందించారు. ఏం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. ఉగ్రదాడిపై దర్యాప్తునకు తాము సిద్ధమేనని అన్నారు. ఎలాంటి ముప్పు వచ్చినా ఎదర్కొంటామని తెలిపారు. మరోవైపు శాంతికే తమ ప్రాధాన్యం అని తెలిపారు. పాక్ ప్రధాని మాటలతో భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రతరం అయ్యాయి. మరోవైపు విశాఖపట్నంలోని నేవీ సన్‌రైజ్ ఫ్లీట్‌కు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. తూర్పు నావికాదళాధిపతి వైస్ అడ్మిరల్ ప్రస్తుత పరిస్థితిపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సముద్రమార్గంలో పెరుగుతున్న ఉద్రిక్తతలను దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. దీంతో యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయని నిఘా వర్గాలు భావిస్తున్నాయి.



## అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే

**మొగుళ్ళపల్లి, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని వేములపల్లి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రజిత, మాధవి ఆధ్వర్యంలో మండల్ లెవెల్‌లో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇన్చార్జి డిడబ్ల్యుఓ మల్లేశ్వరి హాజరయ్యారు. డిడబ్ల్యూఒ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని అంగన్వాడీ కేంద్రంలో నిర్బంధ విద్యా కాకుండా స్వేచ్ఛగా ఆటపాటలతో నేర్చుకోవడం జరుగుతుందని అన్నారు. పిల్లల శారీరకఅభివృద్ధి, మానసిక అభివృద్ధి భాషాభివృద్ధి , సృజనాత్మకత సాంఘిక సంస్కృతిక అభివృద్ధి అంగన్వాడి కేంద్రంలో జరుగుతా యన్నారు. పిల్లల పైన నిరంతర పర్యవేక్షణ ఉంటుందని మరియు ప్రతి మూడు నెలలకు ఒకసారి వారికి అసెస్మెంట్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు . ప్రతి నెల నాలుగవ శనివారం అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ నిర్వహించనున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రం లో పిల్లలు ప్రత్యక్ష అనుభవాల ద్వారా నేర్చుకుంటారన్నారు. ఇద్దరు గర్భిణీలకు శ్రీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రజిత మాధవి, పంచాయతీ కార్యదర్శి ,హెల్త్ సూపర్వైజర్,.ఏఎన్ఎం ఆశాలు , ఐకేపీ సీసీ ,మండల అంగన్వాడీ టీచర్స్, ఆయాలు,గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## సర్వే చేస్తున్న అధికారులను అడ్డుకున్న భూ నిర్వాసితులు



**మొగుళ్ళపల్లి ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వే ను అడ్డుకున్న భూ నిర్వాసితులు. మండలంలోని అంకుషాపురం మొగుళ్ల పల్లి గ్రామాల మధ్యలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్ సర్వే నిమిత్తం. నేషనల్ హైవే సిబ్బంది సర్వే చేస్తుండగా సంబంధిత భూ నిర్వాసితులు అడ్డుకోవడంతోసర్వేను నిలిపివేశారు. సర్వే ప్రదేశానికి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రవి భూ నిర్వాసితులతో చర్చలు జరపగా. భూ నిర్వాసితులు ప్రభుత్వం ప్రకటించిన ధరకు మ భూములను అమ్మడం జరగదని కోట్ల విలువచేసే భూములను మార్కెట్ ధరపై ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం ప్రకటించిన ధరలకు అమ్మడం జరగదని సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసిన తరువాత భూ నిర్వాసితులు తమ అభిప్రాయం తెలియజేస్తామని ఆర్డీఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె సునీత, ఎస్సై. బి అశోక్, గిర్దావర్ ఆర్ శివరామ కృష్ణ, భూ నిర్వాసితులు మోరే రవీందర్ రెడ్డి చాట్ల రమేష్, అడ్డూరి రాజేందర్, రైతులు పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొనారు.

## నేటి జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి



**చిట్యాల, ఏప్రిల్ 27 (పీపుల్స్ డైరీ) :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో నేడు అనగా ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగులు గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకునేలా అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కృషి చేయాలన్నారు. ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళాను భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయుటకు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి చేస్తున్నారని తెలిపారు.

### ఉద్యమం పేరుతో

# అధికారం అనుభవించారు తప్ప చేసిందేం లేదు

### బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్




**మట్టెవాడ, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** అధికారాన్ని అడ్డుపెట్టు కొని పదేళ్లు భూకబ్జాలు చేశారు తప్ప బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయలేదని వరంగల్ కు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ విమర్శిం చారు. శనివారం నగరంలోని కె కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంట రవికుమార్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో సభ పెడితే ఫెయిల్ అవుతుందని కరీంనగర్, సిద్దిపేట బార్డర్లో పెట్టుకుంటు న్నారని ఆరోపించారు. ఎల్కతుర్తిలో సభ పెట్టి చలో వరంగల్ అని పిలుపునియ్యడం సిగ్గుచేటన్నారు. వరంగల్ కు మాస్టర్ ప్లాన్ అమలుచేయకుండా పదేండ్లు అభివృద్ధిని అడ్డుకొని 50 ఏళ్లు నగరాన్ని వెనక్కి నెట్టిన నీచపు చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఆయన దుయ్యబట్టారు. ప్రతి ఏడాది వరంగల్ కు రూ.300 కోట్లు ఇస్తామని ప్రజలను మోసం చేసిన పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ అన్నారు. వరంగల్లోని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఇవ్వకుండా ప్రచారం చేసుకున్నారని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అంతర్గత రోడ్లు అంటూ ఆకాశాన్ని తాకే హామీలు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ అభాసు పాలైందన్నారు. 2023 ఎన్నికల ముందు రూ.750 కోట్లతో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టిన కేటీఆర్ ఎక్కడ నీ అభివృద్ధి? అని గంట రవి ప్రశ్నించారు. ఉమ్మడి వరంగల్ ను 6 ముక్కలు చేసి, నగరాన్ని రెండు ముక్కలు చేసిన నీచపు చరిత్ర బిఆరెస్ దని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ మంజూరు చేసినా భూసేకరణ చేయకుండా అడ్డుకున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ఏ ముఖం పెట్టుకొని వరంగల్ సమీపంలో సభ పెడుతున్నారో వరంగల్ ప్రజలకు సమాధానం చెప్పాలని గంట డిమాండ్ చేశారు. రైతులను నిండా ముంచి, ధరణి పేరుతో రైతులను కేసీఆర్ ఆగం చేసిండన్నారు. కెసిఆర్ ఎక్కడ సభ పెట్టిన ఆ భూములు కబ్జాలకు గురయ్యాయని, ఇప్పుడు ఎల్కతుర్తి సమీప గ్రామాల రైతులు అప్రమత్తంగా ఉండాలని చదును చేసిన భూముల్లో హద్దులు జరిపిన బిఆర్ఎస్ నేతలు గద్దల్లా వాలుతారని గంట ఆరోపించారు. ఈ నెల 30న డబుల్ బెడ్ రూముల సాధన కోసం పోరాటం చేస్తున్న తూర్పు జర్నలిస్టులకు మద్దతుగా వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని గంట రవి వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ సా, వన్నాల వెంకటరమణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, గడల కుమార్, కోశాధికారి కూచన క్రాంతి కుమార్, అధికార ప్రతినిధులు ఆడెపు వెంకటేష్, శ్రీరంగం సాగర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలెపాక మార్టిన్ లూథర్, బిజెపి శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బిజెపి నాయకులు రామిని సుమన్, ముంద్రాతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ దోపిడీ

### పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్



**ఆత్మకూర్, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** ప్రత్యేక తెలంగాణ కోసం ప్రాణాలను సైతం త్యాగాలు చేసిన తెలంగాణ ప్రజలను విస్మరించి 10 సంవత్సరాలు పందికొక్కుల దోచుకతిన్న దొంగలు బిఆర్ఎస్ నేతలు అని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ మండిపడ్డారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ కు ఎయిర్ పోర్ట్ తేనందుక లేక వరంగల్ ను అభివృద్ధి చేయనందుక రజితోత్సవమని మండిపడ్డారు.తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని దోచుకుని, ప్రభుత్వ భూములను సైతం బినామీ పేర్లతో సహా చేసి అప్పుల రాష్ట్రంగా మార్చిన టిఆర్ఎస్ నేతలు ఏ ముఖం పెట్టుకొని రజితోత్సవ సభకు అని వస్తున్నారని మాదాసి శ్రీధర్ ప్రశ్నించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కాకతీయ యూనివర్సిటీని పట్టించుకున్న పాపాన పోలేదని నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పించలేదని ప్రభుత్వ కాలేజీలను కనీస వసతులు లేకుండా చేసిన దుర్మార్గులు టిఆర్ఎస్ నేతలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు కాలేజీల యజమాన్యాలతో కుమ్మక్కై విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని అన్నారు. అడ్డగోలుగా ప్రైవేట్ యూనివర్సిటీలను, మెడికల్ కాలేజీలను తన అనుచరులకు కట్టబెట్టి కోట్లాది రూపాయలు దోచుకున్న దౌర్భాగ్యులు టిఆర్ఎస్ నేతలని దుయ్యబెట్టారు. తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ నేతలను క్షేమించరని వారు చేసిన పాపాలకు పుట్టగతులు ఉండన్నారు. తెలంగాణలో వారు చేసింది దాడులు,దౌర్జన్యాలు, దోపిడీలు,భూకబ్జాలు తప్ప చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. సిగ్గు, శరం చంపుకొని టిఆర్ఎస్ నేతలు సభకు రావాలని ప్రజల దగ్గరికి వెళ్లి కాళ్ల వేల పడుతున్నారని పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఎవరు టిఆర్ఎస్ సభకు వెళ్లారని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తే సహించే లేదని మండిపడ్డారు. స్థానిక సంస్థలతో టిఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోతుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తనుగుల సందీప్, మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్, యూత్ నాయకులు మార్త కేదారి, రామకృష్ణ,వడ్డేపల్లి వేణు,రమేష్, శ్రీశైలం,రాజు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతి లేని కళాశాలలను సీజ్ చేయాలి

### ఏఐఎఫ్.డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం

**మట్టెవాడ, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ):** రాష్ట్ర విద్యా శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా హన్మకొండ పట్టణం భీమారం, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాలలో నిర్వహిస్తున్న అవని జూనియర్ కళాశాలలను సీజ్ చేసి ఆ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్.డిఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున ప్రభుత్వాన్ని కోరారు. శనివారం గడ్డం నాగార్జున మాట్లాడుతూ.. భీమారం, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతంలోని అవని జూనియర్ కళాశాల ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఎలాంటి పర్మిషన్ లేకుండా, పెద్ద పెద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు, బ్రోచర్లు వేస్తూ విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రుల ను మోసం చేస్తూ అడ్మిషన్ తీసుకోవడం జరుగుతుంది, పేరుకు అకాడమీలని చెప్పు కుంటూ విద్యాశాఖ కళ్లు గప్పి జూనియర్ కళాశాలలు నిర్వహించడం సిగ్గుచేటన్నారు. కళాశాల పర్మిషన్ లేకుండా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ కళాశాలలు నిర్వహిస్తూ, అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజులు లక్షలలో వసూలు చేస్తున్న అవని యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ కళాశాలలను సీజ్ చేయాలని నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిట్యాల, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని జూకల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత కలుసుకొని నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దాన్ని అపూర్వ ఆత్మీయ సమ్మేళనంగా మార్చుకున్నారు. బ్రతుకు పోరాటంలో ఎక్కడెక్కడో జీవనం సాగిస్తున్న ఆ విద్యార్థులంతా తాము చదువుకున్న చోటే అంత ఏకమయ్యారు. వారికి ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత పాఠశాల వరకు విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారిని శాలువ పూల మాలలతో మెమొంటోలతో సత్కరించారు. అనంతరం వారు ఆ పాఠశాలలో చదువుకున్న కాలంలో ఉపాధ్యాయులతో మిత్రులతో ఉన్న అనుబంధాలను జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతర ఆనాడు వారికి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ 2002-2003 విద్యా సంవత్సరం విద్యార్థులు సమాజంలోని అసహాయులకు నిర్భాగ్యులకు సాయం అందిస్తే తాము కూడా సహకరిస్తామని సభా వేదికపై ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ ఉపాధ్యాయులు యాదగిరి రాజమౌళి ముత్తయ్య శైలజ శంకర్ షా అనిల్ కుమార్ నవత సదానందం పద్మనాభం భగవాన్ రెడ్డి శివకుమార్, ఉమాదేవి లత దేవి పాఠశాల చైర్మన్ కోరి కొప్పుల 2002-2003 విద్యార్థులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలిరండీ : తిరుపతిరావు




**మొగుళ్ళపల్లి, ఏప్రిల్ 26(పీపుల్స్ డైరీ) :** భారత రాష్ట్ర సమితి 25 వసంతాల సభ తో కాంగ్రెస్ మోసపూరిత హామీలు దాష్టికం కానున్నాయని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతిరావు స్పష్టం చేశారు. ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు ఇంటింటా ఉరూరా ప్రభంజనంలా తరలి రావాలని కార్యకర్తలకు ఆయన పిలు పునిచ్చారు. అమలుకు సాధ్యం కానీ హామీల తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్. ప్రజా పాలనలో చేతులెత్తేసిందని విమర్శించారు. ఎన్నికల్లో అది చేస్తాం ఇది చేస్తాం అని ప్రగల్ బాలు పలికి ప్రజలను మోసం చేశారే తప్ప అభివృద్ధి ఏమి జరగలేదని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని. నియోజకవర్గంలో ఎక్కడ ఏం జరుగుతుందో ప్రజలు గమనించారు కాబట్టే రజితోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని కాంగ్రెస్ పై వ్యతిరేకతకు ఇదే నిదర్శనమని తిరుపతిరావు అన్నారు.

# భూ భారతి చట్టం రైతులకు ఓ వరం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





**ఆత్మకూర్, ఏప్రిల్ 26 ( పీపుల్స్ డైరీ) :** భూ భారతి చట్టంతో రైతుకు ఎంతో మేలు జరుగుతుందని, ఇది రైతులకు ఓ వరం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో భూభారతి పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. అంతకుముందు భూ భారతి చట్టం యొక్క అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజల గొంతుకై పుట్టింది బీఆర్ఎస్

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి

**గణపురం, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ప్రజల గొంతుకై బీఆర్ఎస్ పార్టీ పుట్టిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... అదే స్ఫూర్తితో గత పదేండ్లలో తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, తెలంగాణ రాష్ట్ర సాధనతోనే నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న వివక్ష నుంచి విముక్తి పొందుతామని, అప్పుడే అభివృద్ధి సాధ్యమని నమ్మి కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీని స్థాపించారని తెలిపారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి ఎన్నో అవమానాలను తట్టుకుంటూ తెలంగాణ వాణిని వినిపించారన్నారు. తెలంగాణ ప్రజల గొంతుకై పాలకులతో కొట్లాడి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. స్వరాష్ట్రాన్ని సాధించిన పదేండ్లలోనే అభివృద్ధి, సంక్షేమాలతో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవానికి మండలం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేలా అందరం సమన్వయం చేసుకుంటూ బయలుదేరి వెళ్లి చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంద అశోక్ రెడ్డి, మధ్యల అశోక్, చాడ క్రిష్ట స్వామి, రామాచారి, బండారి మహేందర్, మామిడి సుధాకర్, వేముల శ్రావణ్, మామిడి రాజు, గంట సురేందర్, మామిడి రమణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



**గణపురం, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రమూకల దుర్మార్గాన్ని బహుజన సంఘాలు ముక్త కంఠంతో ఖండిస్తూ ఉగ్ర దాడిలో అశువులు బాసిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని స్మరిస్తూ శనివారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశమంతా ఏకతాటిపైకి వచ్చి దుండగుల దాడిని ఖండించాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉగ్రవాదులను అంత మొందించాలని, కోరుతూ భారత్ మాతాకీ జై అని నినాదలతో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్, ఆల్ పెన్షనర్స్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి,సొసైటీ వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, గ్రామస్తులు కసిరెడ్డి వెంకటరమణా రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, దూడపాక దుర్గయ్య, అఖిల్, ఓరుగంటి కృష్ణ,శనిగరపు రాజేందర్, పోశాల మహేష్ , నామాల శంకర్,తిక్క సంపత్, ఓధాకర్, లక్ష్మారెడ్డి, మూల రఘు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్ర దాడి హేయమైన చర్య

### మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన బీఆరెస్ నాయకులు



**నర్సంపేట, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** పహల్గాం పర్యాటకులపై ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్యని బీఆరెస్ జిల్లా నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు అన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం, సానుభూతి తెలిపారు. శనివారం బీఆరెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో మౌనం పాటించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హెూంశాఖ వైఫల్యంతోనే ఈ ఘటన జరిగిందని, నిఘా వర్గాలు హెచ్చరించినా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం పాలనారాహిత్యమన్నారు. జరిగిన ఘటనకు నైతిక బాధ్యత వహించి కేంద్ర హెూంశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం కుటుంబానికి 50 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు, సీనియర్ నాయకులు రామారావు, మాజీ కౌన్సిలర్లు బండి రమేష్, మండల శ్రీనివాస్, శివరాత్రి స్వామి వాసం సాంబయ్య, దేవూజు సదానందం, పెండెం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరి స్వామి, వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి, సంపంగి సాలయ్య, పెరమండ్ల రవి, రావుల సతీష్, రాయరాకుల సారంగం, రచ్చ రఘు, కుంకీసా కుమార్, రుద్రారపు పైడయ్య, గుండెబోయిన కోటి, పోతరాజు బాబు గౌడ సంఘం అధ్యక్షుడు గిరిగాని సాంబయ్య, నాయకులు పైసా ప్రవీణ్, తోట సదానందం, గోనెల కర్ణాకర్, మద్దెల సాంబయ్య, భోలే పాషా, రాపోలు రాములు, రాపోలు శీను, రాపోలు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**ఏన్కూర్, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** గురు బ్రహ్మ గురు విష్ణు...అంటూ గురువుల పట్ల భక్తితో, స్నేహ బంధాల సుగంధంతో, ఏన్కూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాలతో ఘనంగా జరిగింది. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, ఇక్కడే కలిసాము... చదువులమ్మ చెట్టు నీడలో అంటూ చిన్ననాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో కలియతిరిగి, ఒకరినొకరు పలకరించుకుంటూ ఆనాటి ఆనంద క్షణాలను గుండెల్లో ఆలింగనం చేసుకున్నారు. భాష లేనిది, బంధమున్నది, మధురమైనది, మరువలేనిది స్నేహం అని భావోద్వేగంతో తమ స్నేహ బంధాన్ని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా, స్వాగతం, శుభ స్వాగతం అంటూ తమను విద్యా నీడలో పెంచిన గురువులను ఆదరాభిమానాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. విద్యార్థులము, పూర్వ విద్యార్థులము, పుడమితల్లి ఎదలో వికసించే విద్యా కుసుమాలము అంటూ ఈ సమ్మేళనాన్ని అపూర్వ క్షణంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందోత్సవ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం, పూర్వ విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే జ్ఞాపకాలను మిగిల్చింది.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**గణపురం, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని బస్వరాజుపల్లి, పరశురాంపల్లి, ధర్మారావుపేట, నగరంపల్లి, మైలారం, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలలో పీఏసీఎస్, ఐకేపీ, ఓడిసిఎంఎస్, మ్యాక్స్ సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ చైర్మన్ లు తాళ్లపెల్లి భాస్కర్ రావు, కాల్వ రాంరెడ్డి, నాయకులు చోటే మియా, ఒద్దుల అశోక్ రెడ్డి, సాయిని నాగేశ్వర్ రావు, చింతిరెడ్డి సమ్మిరెడ్డి, వెంపటి భువన సుందర్, కస్తూరి కుమారస్వామి, పూజారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.







## జర్నలిస్టుల భద్రత చట్టం అమలుకై కేంద్రంపై ఒత్తిడి తేవాలి

### జాతీయ సమావేశంలో టీఎస్‌జేయూ నేతలు

**గణపురం, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :**దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు భద్ర చట్టం అమలు చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ (ఇండియా) (ఎన్‌యు జెఐ) కార్యవర్గ సమావేశంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ప్రతినిధులు సూచించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని బికనేర్ పట్టణంలో ఈనెల 26,27 తేదీలలో ఎన్ యు జె (ఐ)జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు సురేష్‌శర్మ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి త్రియగ్ నారాయణ, జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ పాల్గొనగా టిఎస్ జేయు తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్‌లు మాట్లాడుతూ... తెలంగాణలో జర్నలిస్టులో గత దశాబ్ద కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టిఎస్ జెయు ఆధ్వర్యంలో పలు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా అనేకమంది జర్నలిస్టులు దాడులకు గురవుతున్నారని వివరించారు. దీంతో జర్నలిస్టులకు భద్రత కరువవుతుందని ఆవే దన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జర్నలిస్టుల భద్రతా చట్టాన్ని పక్కాగా రూపొందించి అమలు చేసేందుకు కేంద్ర ప్రభు త్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలి స్టుల సంక్షేమా ల కోసం ప్రత్యేక పథకాలను రూపొందించాలని కోరారు. రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం, ప్రధాన కార్య దర్శి తోకల అనిల్ కుమార్‌ల ఆధ్వర్యంలో టిఎస్‌జేయూ సభ్యుల కు రూ.5 లక్షల ఇన్సూరెన్స్‌ను యూనియన్ నిధుల ద్వారా అంద జేస్తున్నట్లు తెలుపడంతో సభ్యులు అభినందించారు. కేంద్ర ప్రభు త్వం రైల్వే రాయితీ పాసులను పునరుద్ధ రించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి నిభందనలు లేకుండా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక పథకానికి రూప కల్పన చేయాలని కోరారు. ఇందుకోసం ఎన్‌యూ జె(ఐ) ఆధ్వ ర్యంలో పోరాటానికి రూపకల్పన చేయాలని సూచించారు. అనం తరం జాతీయ అధ్యక్ష, కార్యదర్శులకు మెమోరాండం అందజే శారు. సమావేశంలో దేశంలోని 29 రాష్ట్రాల ఎన్‌యు జె(ఐ) ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడి మృతి



**కామేపల్లి, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** గుండెపోటుతో యువకుడు దుర్మరణం చెందిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్లలో శనివారం చోటు చేసుకుంది. ముచ్చర్ల గ్రామానికి చెందిన షేక్ పాషా (30) ఆటో ట్రాలీ నడుపుతూ జీవిస్తున్నాడు. మధ్యాహ్నం రెండు గంటలకు కూలీలను మిరప తోట దగ్గర నుంచి ఇంటికి తీసుకు వచ్చాడు. గుండెలలో నొప్పి రావడంతో స్థానిక వైద్యుడు వద్దకు వెళ్లగా ఖమ్మం వెళ్ళాలని సదురు వైద్యుడు పాషా కు సూచించాడు. ఖమ్మం వెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. పాషా-హసీనా దంపతుల పెళ్లిరోజు కూడా శనివారమే కావడంతో కుటుంబ మంతా ఆనందంగా గడపాల్సిన సమయం లో పాషా మృతి చెందడం కుటుంబంలో విషాదం నెలకొంది.వీరికి ఇద్దరు సంతానం.

## భూభారతి చట్టంతో అధికారాల వికేంద్రీకరణ

### రైతులకు అత్యంత ప్రతిష్టాత్మకమైనది భూభారతి చట్టం : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**పటాన్‌చెరు, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** భూ భారతి ( భూమి హక్కుల చట్టం- 2025)ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.పటాన్ చేరు మండలం కేంద్రంలోని అంబేద్కర్ ఫంక్షన్‌హాల్, రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్స్, అమీన్పూర్ మండలం సంబంధించి బాలాజీ కన్వెన్షన్ హాల్లో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలెక్టర్ పాల్గొన్నారు.పఠాన్ చెరువు అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూభారతి చట్టంతో అధికారుల వికేంద్రీకరణ జరిగిందని,పారదర్శకత జవాబు దారితనమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం భూ భారతి చట్టంతోపాటు,నియమ నిబంధనలు ఒకేసారి తయారు చేసిందని, రికార్డుల నిర్వహణ, సవరణ, రిజిస్ట్రేషన్ ,మ్యుటేషన్, సాదా బైనామ ,పౌతి,వంటి అంశాలను కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి,ఆర్డీవో రవీందర్ రెడ్డి,పటాన్చెరు, అమీన్పూర్, రామచంద్రపురం మండలాల తాసిల్దారులు,కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, రైతులు రైతు సంఘ నాయకులు,రెవెన్యూ అధికారులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏండ్ల తరబడి నిర్మాణం ... ముందుకు సాగని ప్రయాణం..!

**చిట్యాల, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాలకు రవాణా సౌకర్యం కల్పించేలా దూరాభారం తగ్గేలా చేపట్టిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి శివారు కలికోటపల్లి పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మానేరు వాగులో వంతె న నిర్మాణానికి అధికారుల నిర్లక్ష్యపు గ్రహణం పట్టుకుంది. బ్రిడ్జి నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని రెండు జిల్లాల ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో నిర్మాణం చేపట్టి ఏడెండ్లు గడుస్తున్నా పిల్లర్ల దశ దాటడం లేదని ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఆరోపణలు విమర్శలు చేస్తున్నారు. గత డిసెంబర్‌లో వీచిన గాలి దుమారానికి ఐదు పిల్లర్లు కూలడంతో మూడు జిల్లాలకు దూరాభారం తగ్గుతుం దనుకున్న ప్రజల ఆశలు నెరవేరక మళ్లీ మొదటికొచ్చింది. వంతెన పనులు పూర్తికాకపోవడంతో రెండు జిల్లాలైన ఉమ్మడి వరంగల్ పరకాల చిట్యాల



టేకుమట్ల గోదావరిఖని జమ్మికుం ట మొగుళ్లపల్లి మందమర్రి బెల్లంపల్లి కరీంనగర్ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు.వారు ఈ మార్గం నుండే రాకపోకలు సాగిస్తుంటారు. వాగు పారే సమయంలో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుం ది. ఏడేళ్లు దాటినా వంతెన కల తీరక ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఉన్న తాత్కాలిక మట్టి రోడ్డును కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మార్చిలో జెసిబితో గుంతలు తీసి రాకపోకలకు అంతరాయం కలిగించగా అటు పెద్దపెల్లి జిల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రెండు జిల్లాల ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయం స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి రాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర పోలీస్ పిఆర్ అధికారులతో మాట్లాడి వారి సహకారంతో తాత్కాలిక మట్టి రోడ్డు పునరుద్ధరణ పనులను పూర్తి చేయగా ప్రస్తుతం రెండు జిల్లాల మధ్యలో గల మానేరు వాగులో రాకపోకలు కొనసాగుతున్నాయి. దీంతో రెండు జిల్లాల ప్రజలు వర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గండ్రకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనుల్లో పురోగతి సాధించి వానాకాలంలోగా వంతెన నిర్మాణం పూర్తి చేయాలని రెండు జిల్లాల ప్రజలు ప్రయాణికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



# తెలంగాణ అంటేనే కెసిఆర్... కెసిఆర్ అంటేనే తెలంగాణ

**బిఆర్ఎస్‌పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు**



**ఎల్కతుర్తి,ఏప్రిల్26(పీపుల్స్‌డైరీ) :** మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు తన్నీరుహరీష్ రావుసభా పరిశీలనకు విచ్చేశాడు. హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఎమ్మెల్యేలు పల్ల రాజేశ్వర్ రెడ్డి కౌశిక్ రెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆరెస్‌ప్రవీణ్‌కుమార్‌మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు మాజీఎమ్మెల్సీలు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆయన వెంట ఉన్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ అంటేనే బిఆర్ఎస్. బిఆర్ఎస్ అంటేనే తెలంగాణ రైతుల కోసం కొత్త ప్రాజెక్టులు కట్టింది కెసిఆర్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ వ్యవసాయానికి ఇచ్చింది కెసిఆర్ . కల్యాణ లక్ష్మి పథకం ఇచ్చింది కేసీఆర్ ఇప్పుడున్న ప్రభుత్వం పెండ్లై పిల్లలు పుట్టిన కళ్యాణ లక్ష్మి పథకం రావట్లేదని ఆందోళన చెందుతున్నారు మళ్లీ తెలంగాణకు మంచి రోజులు రావాలంటే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని పథకాలు అమలు అవుతాయి.కొత్త పథకాలు దేవుడు ఎరుగు ఉన్న పథకాలనే అమలు చేయలేకపోతున్న అసమర్థుల ప్రభుత్వం అన్నారు . కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారం చేపట్టింది 100 రోజుల్లో పథకాలు అన్ని అమలు చేస్తామని దొంగ హామీలు ఇచ్చి 15 నెలలు గడిచినా కూడా అమలు చేయకుండా మొద్దు నిద్రపో తుందని ద్వాజమెత్తారు. కొన్ని పథకాలు అరకొర అమలు చేసి చేతులు దులుపు కుందని అన్నారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వంగా మారింది చేతల ప్రభుత్వం కాదు ఈగులాబీ పండుగకు రజతోత్సవ సభకు రాష్ట్ర వ్యాప్తంగా తరలి రావాలని కోరుతు న్నాను అన్నారు. లక్షలాదిమంది రాబోతున్న ఈ సభకు అన్ని వసతులు ఏర్పాటు చేశాము. ఆరు నూరైనా నూరు ఆరైనా మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు వాలంటీర్లు క్రమశిక్షణతో ట్రాఫిక్ గ్జామ్ కాకుండా చూసుకోవాలి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశాము అనితెలిపారు. మహిళలకు పురుషులకు టాయిలెట్ సౌకర్యం ఎమర్జెన్సీ తాత్కాలిక అంబులెన్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగారజతోత్సవ సభను విజయవంతం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కింది తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు మన కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిగడప శేషగిరి మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ యేల్తూరి స్వామి తంగేడ నగేష్ తంగెడ శాలిని శ్రీపతి రమాదేవి కడారి రాజు గోల్లే మహేందర్ గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి గోడిశాల వినయ్ గౌడ్ జూపాక జడ్సన్ సాతూరి శంకర్ మదార్ గోడిశాల విక్రమ్ గౌడ్ పెండ్యాల సుదర్శన్ దుగ్యాని సమ్మయ్య సాతూరి చంద్రమౌళి కుర్ర సాంబమూర్తిగౌడ్ వేముల సమ్మయ్య ప్రేమ్ సాగర్ రావు వేములశ్రీనివాస్ కోరేరాజ్‌కుమార్ దేవేందర్ రావు ప్రహల్లాద రావు బాబురావు డుకిరే రాజేశ్వర్‌రావు శివాజీ సతీష్ బోయినపల్లి రాజేశ్వరరావు హింగే భాస్కర్ రాజేశ్వరరావు ఎంకె యాదవ్ బోల్ల శీను అంబాల రాజ్ కుమార్ శ్రీకాంత్ యాదవ్ చిట్టి గౌడ్ ఉట్కూరి కార్తీక్ పాటి భగవాన్ గౌడ్ నవీన్‌రావ్ వంగసతీష్ కిరణ్‌గౌడ్ కొంగ ప్రవీణ్‌డెంగు రమేష్ బొంకురి కార్తీక్, నవీన్ సందెల నరేష్ అనిల్ మురళి మహిళ నాయకులు మునిగడప లావణ్య బొంకురి రజిత తంగెడ అనిత మేరీ కృష్ణవేణి భాగ్య రమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రభును ఘనంగా సన్మానించిన జాతీయ క్రీడాకారులు రఘు



**జమ్మికుంట ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ)** జమ్మికుంట ప్రెస్ క్లబ్ (డబ్ల్యూజే ఐ) అధ్యక్షులుగా నూతనంగా ఎంపికైన అంబాల ప్రభాకర్ (ప్రభు) ను శు క్రవారంజమ్మికుంటఅభిశ్రీ ఫౌండేషన్ కార్యాలయంలో జాతీయ క్రీడాకారు లు, ప్రభుత్వఉపాధ్యాయుడు వంతడు గుల రఘు శాలువకప్పి శుభాకాంక్ష లు తెలిపిఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబాల ప్రభాకర్ (ప్రభు)ఆర్టిస్ట్‌గా,అంతర్జాతీయ క్రీడా కారులుగా, సామాజిక కార్యకర్తగా, అనేక రంగాలలోని కాకుండా రెండున్నర దశాబ్దాలుగా జర్నలిస్టు గా వివిధ పత్రికలలో, వివిధ టి.వి ఛానళ్ల లో పని చేయడమే కాకుండా జర్నలిస్టు సంఘంలో విశేష సేవలు అందించి ఎంతో మంది గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడి సాధించిన ఘనత అని అన్నారు.భవిష్యత్తు లో జర్నలిస్ట్ సమస్యలపై పోరాడి వాళ్లకు అండగా ఉంటూ గొప్ప స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో కలాల ముత్యం రెడ్డి, శనిగరపు రాజు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేత

**వీణవంక ఏప్రిల్ 26( పీపుల్స్ డైరీ)** చల్లూరు సబ్‌స్టేషన్ పరిధిలోని కొన్ని గ్రామాలు 27-4-2025 రోజున ఆదివారం విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ బంధు చేయడం జరుగుతుంది.సాయంత్రం 4:00 గంటల నుండి 06:00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఏర్పడును. విద్యుత్తు నిలిపివేసే గ్రామాలు చల్లుర్, గొల్లపల్లి, ఇప్పలపల్లి, మల్లారెడ్డిపల్లి, సుంకరి పల్లి కావున విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించి సహకరించగలరు. అని ఏ ఈ /టి జి ఎన్ పి డి సి ఎల్/ వారు కోరినారు.

### నేడు జరుగనున్న భారాస రజతోత్సవ సభలో

# కెసిఆర్ దళిత ముఖ్యమంత్రిని ప్రకటించాలి

**ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మహంకాళి రమేష్ డిమాండ్**



**జమ్మికుంట, ఏప్రిల్ 26(పీపుల్స్ డైరీ)** రాష్ట్రంలో అణగారిన ప్రజల కోసమే పుట్టిన పార్టీలుగా చెప్పుకుంటున్న భారాస కాంగ్రెస్ బిజెపి లు రేపు రానున్న 2028 ఎన్నికల్లో ఒక అణగారిన సామాజిక వర్గానికి సంబంధించిన దళితున్ని లేదా దళిత బీసీనో ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించి మీ యొక్క చిత్తశుద్ధిని చాటుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మహంకాళి రమేష్ అన్నారు. అలా ప్రకటించని ఎడల మీకు దళితులైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రకుల నిరుపేద ప్రజల పైన అణువంత కూడా ఎలాంటి ప్రేమ లేదని చాలా స్పష్టంగా రానున్న 2028 ఎన్నికల్లో అర్థమవుతుందని తెలిపారు. గతంలో ఈ రాష్ట్రాన్ని 10 సం .రాలు పరిపాలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే క్రమంలో అనేక సభల ద్వారా తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే దానికి మొదటి ముఖ్యమంత్రి దళితున్నే చేస్తానని మాట ఇచ్చి తప్పారని అలాగే దళితున్ని సీఎం చేయకుంటే తల అయినా నరుకుంటా గాని మాట తప్పను మడమ తిప్పనుఅన్న కెసిఆర్ ఇప్పుడు ఏమొఖం పెట్టుకొని 25 సంవత్సరాల రజతోత్సవ సభలు చేస్తూ మా అమాయక బీసీ ఎస్సీ ఎస్టీలను మరో మారు మోసం చేయడానికి సిగ్గు శరం లేకుండా పూనుకున్నారని తెలుపుతూ ఆ పార్టీ నాయకులకు మిగతా కాంగ్రెస్ భాజపా పార్టీలకు కూడా ఏమీలేవని ప్రజలకు మీకుటిల ధోరణి రాజకీయా లకు త్వరలో స్వస్తి పలుకుతామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీసీ ఎస్సీ ఎస్టీ అగ్రకుల పేదల జనాభా నిష్పత్తి ప్రకారం అసెంబ్లీ, పార్లమెంటులలో ఎమ్మెల్యే ఎంపీ స్థానాలు కేటాయించి భారత రాజ్యాంగానికి లోబడి భారాస కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఒక దళిత ముఖ్యమంత్రిని లేదా ఒక దళిత బిసి ముఖ్యమంత్రిని చేయాలని ధర్మ సమాజ్ పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.. అలా చేయని యెడల మీ పార్టీల అసలు బాగోతాన్ని బయటపెట్టి బీసీ ఎస్సీ ఎస్టీ సమాజాన్ని చైతన్యం చేసి మీ మూడు పార్టీలను మూడు కిలో మీటర్ల లోతులో పాతేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ధర్మ సమాజ్ పార్టీ ద్వారా సబ్బండ వర్గాల రాజ్యాన్ని సాధించుకుంటామని తెలిపారు.కార్యక్రమంలోమండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్ కార్యదర్శి కుమార్ మండల కమిటీ సభ్యులు సదానందం అనిల్ వినయ్ వినోద్,రవి, రాజు,లక్ష్మణ్,పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

# విలేకరులను విస్మరించిన ప్రభుత్వం.. ఇచ్చిన హామీలు గాలికి

**అనుభవజ్ఞుడే చైర్మన్ అయితే ఆనందపడ్డ గ్రామీణ విలేకరులు**

**నేటికీ ఏ ఒక్కటి అమలు కాని దుస్థితి**



**మంగపేట, ఏప్రిల్ 26(పీపుల్స్ డైరీ)** ఎన్నో ఏళ్లుగా విలేకరులు కొనసాగుతూ అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిలా ఉంటూ ప్రభుత్వాల ప్రకటనలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రపంచానికి తెలిసేలా పెద్దన్న పాత్ర పోషిస్తూ సమాజంలో ఓ చిన్న గౌరవం తప్ప ప్రభుత్వం నుంచి జర్నలిస్టులగాని వారి కుటుంబాలకు గాని ఏ ఒక్కటి మేలు జరిగింది లేదు ఎన్నికల సమయంలో జర్నలిస్టుల సంక్షేమమే తమ ప్రధానన్యాయమంటూ నాయకులు అనేక ఊకదంపుడు హామీలు ఇస్తే జరుగుతాయేమోనని ఆనందపడ్డ అమాయక గ్రామీణ జర్నలిస్టులకు నేటికీ ఒరిగిందేమీ లేదు అపార అనుభవం ఉన్న జర్నలిస్టునే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రెస్ అకాడమీ చైర్మన్గా నియమించడంతో ఇక తమ సమస్యలన్నీ వెంటనే పరిష్కారం అవుతాయని ఆశపడ్డ గ్రామీణ విలేకరుల ఆశలు ఎండమావులుగానే మిగిలాయి శ్రీనివాస్‌రెడ్డి చైర్మన్‌పదవి అడవిగాసిన ఎన్నెలగానే మారిందని సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామీణ జర్నలిస్టులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారుపట్టణప్రాంతాలల్లో కొంతమంది పెద్ద జర్నలిస్టులకు ఇల్లు ఇస్తున్నట్లు ప్రకటించి పలువురిని ఆనందపెట్టి గ్రామీణ విలేకరులను విస్మరించడం ప్రభుత్వానికి తగదని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇటీవల రాష్ట్రమంత్రి సీతక్కకు తమ ఆవేదన చెప్పుకుందామని స్థానిక విలేకరులుసమావేశం వద్దకు వెళ్లగా వేచిఉండాలని తెలపడంతో గంటకు పైగా ఎండలో వేచి ఉన్నప్పటికీ మాట్లాడే సమయం లేదని మరో ప్రాంతంలో పర్యటన ఉందనే కారణంతో స్థానిక విలేకరులకు సమయం ఇవ్వకపో వడంతో ఎంతో సమయంవేచి చూసి ఉన్న జర్నలిస్టులు కోపోద్రో హులయ్యారు చేసేదేమి లేక ఎనుదిరిగిన దుస్థితి ఇకనైనా పాలకులు ప్రాంతీయ జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని లేకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని దీవిస్తున్నారు

# పహల్గాం దాడి అమానుషం

**-కళాకారుల కొవ్వొత్తుల నివాళి.. జిల్లా గ్రంథాలయాల చైర్మన్ 'కేడం'**



**హుస్నాబాద్,ఏప్రిల్ 26, (పీపుల్స్ డైరీ) :** ఉగ్రవాదులు విచక్షణ రహితంగా పహల్గాంలో కాల్పులు జరిపి అమాయకుల ప్రాణాలు బలి తీసుకున్న దుర్ఘటన అత్యంత బాధాకరమైనదని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి అభిప్రాయపడ్డా పహల్గాం దుర్ఘటనను ఖండిస్తూ, మృతులకు నివాళి అర్పించాలనే లక్ష్యంతో స్థానిక కళాకారులు శుక్రవారం రాత్రి శాంతి యాత్ర నిర్వహించారు. డప్పు చప్పుల్లతో, పాటలతో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ హింసామార్గం చాలా ప్రమాదకరమైనదని అన్నారు. 2000 ఏళ్ల క్రితమే బుద్ధుడు అహింసా మార్గాన్ని సూచించాడని అన్నారు. ఉగ్రవాద నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. దేశ ప్రజలందరినీ సమానంగా చూడాలని, కులాల పేరుతో, మతాల పేరుతో విభేదాలు సృష్టించరాదని పేర్కొన్నారు. ఉగ్రవాదుల దమన చర్యలను నిలువరించేందుకు దేశ ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, కళాకారులు తిప్పర్తి శ్రీనివాసులు, గడిపే బాలయ్య, కళ్లెం లక్ష్మణ్, గడిపే చిన్న బాలు, అన్నబోయిన శ్రీనివాస్, అనుమోజు వెంకటేశం, బిజెపి నాయకులు దొడ్డి శ్రీనివాస్, కొత్తపల్లి అశోక్, రాయికుంట చందు, కనపర్తి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్, మరియాల రాజిరెడ్డి, కమ్యూనిస్టు నాయకులు కొయ్యడ కొమురయ్య, ఎగ్గోజు సుదర్శన చారి, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు పెందోట భూ శంకరాచారి, నాయకులు పోలోజు రవీందర్, ఇల్లందుల తిరుపతి, తగరం లక్ష్మణ్, చిలుపూరి రాజేష్, అనుమోజు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ రాష్ట్ర ఈసీ కార్యకర్తల సమావేశానికి బీఎస్పీ జాతీయ నేత

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ఏప్రిల్26(పీపుల్స్‌డైరీ) :** బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లిజిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లాలో బీఎస్పీ పార్టీ రాష్ట్ర ఈసీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన బీఎస్పీ జాతీయ కోఆర్డినేటర్ ఉత్తరప్రదేశ్ ఎంపీ రాజ్యసభ సభ్యులు రామ్ జీ గౌతమ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్‌ను కలిసిరాష్ట్రంలో బహుజనులపై జరుగుతున్న దాడులను అగ్రవర్ణాల ఆధిపత్య ధోరణికి అడ్డుకట్ట వేయాలని భారత రాజ్యాంగాన్ని విస్మరిస్తూ సంక్షేమ పథకాల పేరుతో పబ్బం గడుపుతున్న రాజకీయ పార్టీలను ప్రజలలో ఎండ కట్టాలని బీఎస్పీ జయశంకర్ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ కోరారు అనంతరం బోకే ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జయశంకర్ జిల్లా ఇంచార్జ్ వేల్పుగొండ మహేందర్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.



### రాత్రి హాస్టల్ గదుల్లో నిద్రపోయిన

# విద్యార్థినులను ఎలుకలు కొరికాయి



**అనంతపురం,ఏప్రిల్26(పీపుల్స్‌డైరీ) :** అనంతపురం నగరంలోని కె.ఎస్.ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్‌లో ఒకే రోజు పదిమంది విద్యార్థినులను ఎలుకలు కొరికాయి. హాస్టల్ రూమ్‌లో రాత్రిపూట నిద్రిస్తున్న సమయంలో ఎలుకలు కొరికాయని కళాశాల హాస్టల్ విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా పదిమంది విద్యార్థినుల చేతులు, కాళ్లపై ఎలుకలు కొరికి గాయపరిచాయి. ఈ సంఘటన బయటకు పొక్కకుండా కళాశాల ప్రిన్సిపల్ సత్యవతి అత్యంత గోప్యంగా విద్యార్థినులను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి టీకాలు వేయించారు. హాస్టల్ పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణం వల్ల హాస్టల్ గదిలోకి ఎలుకలు వస్తున్నాయని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా హాస్టల్ వెనుక వైపు డ్రైనేజీ నుంచి ఎలుకలు హాస్టల్ గదుల్లోకి కలుగు రంధ్రాల ద్వారా వస్తున్నాయని విద్యార్థినిలు అంటున్నారు. ఒకేరోజు పదిమంది విద్యార్థినులను ఎలుకలు కొరకడంతో హాస్టల్ పరిసరాలను శుభ్రం చేసి ఎలుకలు రాకుండా కళాశాల యాజమాన్యం చర్యలు తీసుకుంది.అయితే అసలు కాలేజీ హాస్టల్ గదుల్లోకి ఎలుకలు రావడానికి విద్యార్థినులే కారణం అంటున్నారు హాస్టల్ వార్డెన్. విద్యార్థినిలు ఇంటి దగ్గర నుంచి తెచ్చుకున్న తినుబండారాలు స్నాక్స్ ఎక్కడబడితే అక్కడ పడేయడం వల్లే హాస్టల్ గదిలోకి ఎలుకలు వస్తున్నాయని ఆమె చెబుతున్నారు. మొత్తం మీద ఒకే రోజు పదిమంది విద్యార్థినులను హాస్టల్ గదుల్లో నిద్రిస్తున్న సమయంలో ఎలుకలు కొరకడం అన్నది హాట్ టాపిక్‌గా మారింది. ఎలుకలు అత్యంత చాకచక్యంగా కొరుకు తాయి. ఆ సమయంలో చీమ కుట్టినట్లు కూడా ఉండదు. అందుకే నిద్రలో విద్యార్థినిలకు అవి కొరుకుతున్న విషయం తెలియలేదని వెటర్నరీ వైద్యులు చెబుతున్నారు.

### విద్యార్థిగా వెళ్లాడు.. ఉగ్రవాదిగా తిరిగొచ్చాడు..

# పహల్గాం దాడితో జన్మభూమికే కళంకం తెచ్చాడు!



**న్యూఢిల్లీ,ఏప్రిల్26:** అనంత్‌నాగ్ జిల్లాలోని బిజ్‌బెహారాకు సమీపంలోని గురీ అనే చిన్న గ్రామానికి చెందిన ఆదిల్ థోకర్ చదువుకోవాల్సిన వయసులో అతివాద భావజాలానికి ప్రేరేపితుడయ్యాడు. యుక్త వయస్సులో చదువు పేరుతో పొరుగు దేశాలకు వెళ్లాడు. 2018లో పాక్ నుంచి విద్యార్థి వీసా సాధించి వాఘా సరిహద్దు దాటాడు. అక్కడ పలు నిషేధిత ఉగ్ర సంస్థలకు చెందిన ముష్కరులతో చేశారు. వాళ్లతో ఉగ్రవాద శిక్షణ తీసుకున్నాడు. ఆ తర్వాత దాదాపు 8 నెలల పాటు కుటుంబానికి దూరంగా అజ్ఞాతంలో గడిపాడు. పాక్ వీసా తీసుకొవడంతో అతనిపై నిఘా పెట్టిన ఇంటలిజెన్స్ ఏజెన్సీలు అతడు లష్కరే తోయిబా సంస్థలో చేరినట్లు గుర్తించారు.

అయితే సుమారు ఆరేళ్ల తర్వాత అదిల్ థోకర్ భారత్‌కు తిరిగొచ్చాడు. గతేదాడి చివర్లో పూంఛ్-రాజౌరీ సెక్టార్‌లోని నియంత్రణ రేఖను దాటి అక్రమంగా భారత్‌లోకి చొరబడ్డట్టు తెలుస్తోంది. అతడితో పాటు మరో ముగ్గురు కూడా భారత్‌లోకి ప్రవేశించినట్టు నిఘా వర్గాల సమాచారం. సరిహద్దు ప్రాంతంలో గుట్టలు, దట్టమైన అటవీ ప్రాంతం ఉండటంతో భద్రతా దళాల కంట పడకుండా ఆదిల్ దేశంలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. సరిహద్దు నుంచి తన స్వస్థలానికి చేరుకున్న ఆదిల్ కొన్ని రోజుల పాటు అండర్ గ్రౌండ్‌లో దాక్కున్నట్టు నిఘా వర్గాలు గుర్తించాయి. అక్కడే ఉండి స్థానిక టెర్రరిస్ట్ సెల్స్‌తో సంప్రదింపులు జరుపుతూ పహల్గాం దాడికి ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. అయితే అంతర్జాతీయ స్థాయిలో భారీ కుట్రకు ఆదిల్ ప్లాన్ చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం అనువైన ప్రదేశాన్ని ఎంచుకునేందుకు స్థానిక ఉగ్ర విభాగాలతో అతడు చర్చించినట్లు నిఘావర్గాలు గుర్తించాయి. ఉగ్రవిభాగాల సూచనలతో భద్రతా బలగాలకు సవాలుగా ఉండే తప్పించుకునేందుకు వీలుగా ఉండే బైసరన్ లోయ ప్రదేశాన్ని ఎంచుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.పతకం ప్రకారం ఏప్రిల్ 22న మరి కొంత మంది ముష్కరులతో కలిసి బైసరన్‌లోయలోని దట్టమైన అడవి ప్రాంతంలోకి ప్రవేశించిన అధిల్ థోకర్ మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో పర్యాటకులను చుట్టుముట్టారు. పేర్లు అడిగి మరీ అతి దారుణంగా హిందువులపై కాల్పులు జరిపారు. కొందరినీ ఇస్లామిక్ శ్లోకాలు చదవమన్నారు, చదవరి వారిని నిర్ధాక్షణంగా కాల్చిచంపారు. చంపొద్దు అని వేడుకుంటున్నా కనికరించలేదు. ఇద్దరు వీదేశీయులతో సహా మొత్తం 28 మందిని పొట్టనపెట్టుకున్నారు. తర్వాత అక్కడి నుంచి అటవీ ప్రాంతంలోకి పారిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటన తర్వాత ఆదిల్‌తో పాటు మరో ఇద్దరు ఉగ్రవాదుల ఊహాచిత్రాలను పోలీసులు విడుదల చేశారు. వీరి ఆచూకీ చెప్పినవారికి రూ.20లక్షల రివార్డు ప్రకటించారు. ప్రస్తుతం వీరి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# 'వరం'గల్ బిఆర్ఎస్‌కు ఓ వరం

**బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు సిద్ధమైన ఓరుగల్లు**
**పల్లె పల్లె గులాబీ మయమైంది**

**శాయంపేట, ఏప్రిల్ 26,(పీపుల్స్ డైరీ) :** ఆకాంక్షలను ఆలింగనం చేసుకొని అడుగులో అడుగు వేసుకుంటూ గమ్యం వైపు పయనిస్తున్న గులాబీ దళానికి తోడు జన ప్రభంజనం కదిలింది. విద్యార్థిలోకం ఉప్పెనలా ఎగిసి పడింది. మేధావులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు,ప్రజలు కెసిఆర్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సమితికి అడుగడుగునా తోడుగానిలిచారు. 14సంవత్సరాలశాంతియుత పోరాటాన్ని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సాక్షాత్కరింప చేయడంలో విజయ బావుటా ఎగురవేసింది కేసీఆర్. తెలంగాణ అంటే కెసిఆర్,కెసిఆర్ అంటే తెలంగాణ అని దేశవ్యాప్తంగా మార్మోగిన ఒకే ఒక్క పేరు. ఆ పేరులోనే వైబ్రేషన్ ఉంది. ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించిన కేసీఆర్, దేశవ్యాప్తంగా ఉన్న పార్టీలతో చర్చించి సానుకూల నిర్ణయాలు రావడంలో సఫలమయ్యారు. ఏప్రిల్ 27 జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమితి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించేంతవరకు ఉద్యమ బాటలో ముందు వరుసలో ఉంది. 1969 వైఫల్యాలను సమీక్షించి ఉద్యమ పోరాటాలకు రూపకల్పన చేసి 14 సంవత్సరాల లోని తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేలా అప్పటి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిపెంచి ప్రతిపక్షాలను కూడగట్టి సఫలీకృతులయ్యారు. ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రానికి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తొలి ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు అప్రతిహతంగా పాలన సాగించారు. నీళ్లు నిధులు నియామకాలు కోసం ఉద్యమంచేసిన తెలంగాణ రాష్ట్ర సమితి వాటిపై ద్రుష్టిపెట్టి ప్రజల మన్ననలు పొందింది. ఈ దశలోని కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఫలితాలు ఎలా ఉన్నా 2023లో అధికారం కోల్పోయారు. 25సంవత్సరాల భారత రాష్ట్ర సమితి ప్రస్థానం దేదీప్యమానంగా వెలుగొందింది అనడానికి కెసిఆర్ రాక కోసం ఎదురు చూస్తున్న పార్టీ నాయకులకు ప్రజలకు కార్యకర్తలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరగబోయే రజతోత్సవ సభ ఒక ఊపును ఇస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. రజతోత్సవ సభకు ఓరుగల్లు ఇప్పటికే జనంతో కిక్కిరిసి పోయింది .బిఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని నాయకులు చెబుతున్నారు. రజతోత్సవ సభ కోసం వివిధ దేశ,రాష్ట్రరాజకీయపార్టీలుఉత్కంఠగాఎదురు చూస్తున్నాయి.



బలిజె నర్సింహారాములు,
తొలి,మలి దశ ఉద్యమకారులు



**తెలంగాణ ప్రజల చిరునామా కేసీఆర్:** బలిజ నరసింహా రాములు, తొలి,మలిదశ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు మొదటి రోజు నుండి కెసిఆర్ బాటలో పయనిస్తూ తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చి కెసిఆర్ ఒక్కడేనని ఉద్యమకారులు బలిజ నరసింహా రాములు అన్నారు. వారు మాట్లాడుతూ 69, 2001 ఉద్యమాల్లో పాల్గొన్నానని మలిదశ ఉద్యమంలో కీలకంగా అందరినీ సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగమవడం ఆనందంగా ఉందని అన్నారు.

**ఉద్యమకారులను ఆదుకోవాలి**

తెలంగాణ ఉద్యమంలో అనేక పర్యాయాలు పోలీస్ కేసులై కోర్టుల చుట్టూ ఇంకా తిరుగుతున్నామని కాలక్రమేన జరిగిన పరిణామాల దృష్ట్యా ఉద్యమకారులకు తగినంత గుర్తింపు లేదని, దానిని రేపు జరగబోయే రజతోత్సవ సభలో ఉద్యమకారుల పట్ల సానుకూలంగా స్పందించాలని కేసీఆర్ను కోరుతున్నాం అన్నారు. అలాగే రజతోత్సవ సభకు ప్రతి ఇంటి నుండిఒకరు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

## పెహల్గాం మృతులకు జర్నలిస్టుల నివాళులు

**అమాయకులపై దాడి మానవత్వాన్ని మంటగలిపింది..ఎస్సై గాజుల మురళీధర్ రాజ్**



**కేసముద్రం ఏప్రిల్ 26(పీపుల్స్ డైరి )** కాశ్మీర్ లోని పెహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కేసముద్రం మున్సిపాలిటీ లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాండిల్ వెలిగించి మౌనం పాటించారు. పెహల్గాంలో టెర్రర్ అటాక్ ను ఖండిస్తూ మార్కెట్ ముందు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ఉగ్రదాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ... అమాయకులపై దాడి మానవత్వాన్ని మంటగలిపిందని, శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్ర వాదులు దాడులకు పాల్పడడం హేయనీయమైన చర్య అని వారు పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టు సత్యనారాయణ మాట్లాడుతూ పర్యాటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని జరిగిన ఉగ్రవాద దాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. కుటుంబ సమేతంగా విహార యాత్రకు వెళ్లిన పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు అనంతరం అమరులైన మృతుల కుటుంబాలకు జర్నలిస్టులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాజు యాదవ్, జర్నలిస్టులు గాజుల రవి,పి. రవిచంద్ర,శీలందామోదర్,వేల్పులరేవంత్,గంధసిరియాకన్న,సోమారపు శ్రీరాములు, జన్ను శ్రీనివాస్, మిట్ట గడుపులమహేందర్, చంద్రగిరివంశీకృష్ణలు పాల్గొన్నారు.

## 29న వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో మన పండుగలు

**హనుమకొండ,ఏప్రిల్ 26(పీపుల్స్ డైరీ)** ఈ నెల 29న వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మన పండుగలు పేరుతో కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్ మొహమ్మద్ సిరాజుద్దీన్, అధ్యక్షులు ఆచార్య సురేష్ లాల్, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సుధాకర్ రావు, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది, రంజాన్,మహావీర్ జయంతి,శ్రీరామ నవమి,అంబేద్కర్ జయంతి,గుడ్ ఫ్రైడే,ఈస్టర్ ఫెస్టివల్ తదితర పండుగలను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో మత సామరస్యానికి ప్రతీకగా మన పండుగలు పేరుతో కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగ వస్తుందని అందులో భాగంగా ఈ నెల 29 సాయంత్రం 5.30 గంటలకు హనుమకొండ నయీంనగర్‌లోని వాగ్దేవిడిగ్రీ కళాశాలఆవరణలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భిన్న మతాల వంటకాలతో పీస్ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమాజ సేవ చేస్తున్న అయిదుగురికి శాంతి మిత్ర బిరుదుల ప్రదానం ఉంటుందని ఇందులో హిందూ, ముస్లిం,సిక్కు,క్రైస్తవులకు ఒక్కొక్కరికి బిరుదు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు,సామాజికవేత్తలు,మేధావులు,విద్యావేత్త లు, కళాకారులు, పాల్గొననున్నట్లు తెలిపారు.

## జమ్ముకాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ. కొవ్వొత్తులతో ఘన నివాళులు




**వీణవంక ఏప్రిల్ 26( పీపుల్స్ డైరీ)** పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ. మండలంలోని బేతిగల్ గ్రామంలో రామాలయం గుడి నుంచి బస్ స్టాండ్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాలొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

**ఆళ్ళపల్లి ఏప్రిల్ 26(పీపుల్స్ డైరీ)** మండల పరిధిలోని నడిమిగూడెం గ్రామపంచాయతీ సంధిబంధం గ్రామంలో బొమ్మల నరసింహారావు ఇంటి వద్ద కాటాపూర్ గ్రామానికి చెందిన యాకుబ్ కాటాపూర్ గ్రామం అనే వ్యక్తి 20 క్వింటాల రేషన్ బియ్యం డంపు చేసి తీసుకొని వెళ్ళుటకు సిద్ధంగా ఉండగా ఆళ్లపల్లి ఎస్సై సోమేశ్వర్ మరియు పోలీస్ సిబ్బంది అట్టి రేషన్ బియ్యంను పట్టుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏపీకి వచ్చే 3 రోజులు ఉరుములతో వర్షాలు



**అమరావతి,ఏప్రిల్26 (పీపుల్స్‌డైరీ) :** నిన్నటి మధ్య మహారాష్ట్ర దక్షిణ ప్రాంతాల నుండి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉన్న ఉత్తర-దక్షిణ ద్రోణి ఇప్పుడు తెలంగాణ నుండి రాయలసీమ, తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించియున్నది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు : ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం:- ఈరోజు , రేపు, ఎల్లుండి:- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది . ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో

## భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణం! మధ్యలో వచ్చేసిన మరో ముస్లిం దేశం!



**న్యూఢిల్లీ,ఏప్రిల్26 :** ఈ నెల 22న పహల్గామ్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ మధ్య దౌత్య, సైనిక ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకుంటుండగా, ఇరాన్ రెండు దేశాల మధ్య మధ్యవర్తిత్వం వహించడానికి ముందుకు వచ్చింది. శతాబ్దాల నాటి నాగరికత సంబంధాలను ఉటంకిస్తూ, 13వ శతాబ్దానికి చెందిన పర్షియన్ కవితను ప్రస్తావిస్తూ, ఉద్రిక్తతలను తగ్గించడానికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ తెలిపింది. ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి శుక్రవారం ఇండియా, పాకిస్తాన్ రెండింటినీ "సోదర పొరుగువారు'గా అభివర్ణించారు. 'భారతదేశం, పాకిస్తాన్.. ఇరాన్‌కుసోదర పొరుగు దేశాలు, శతాబ్దాల నాటిసాంస్కృతిక, నాగరికత సంబంధాలలో పాతుకుపోయిన సంబంధాలను ఆస్వాదిస్తున్నాయి. ఇతర పొరుగు దేశాల మాదిరిగానే, మేము వాటిని మా అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్నాము. ఈక్లిష్ట సమయంలో ఎక్కువ అవగాహనను ఏర్పరచుకోవడానికి ఇస్లామాబాద్, న్యూఢిల్లీలోని తన కార్యాలయాలను ఉపయోగించుకోవడానికి ఇరాన్ సిద్ధంగా ఉంది" అని ఆయన అన్నారు. అరాఘ్చి ఈ ప్రకటనతో పాటు 13వ శతాబ్దపు ప్రసిద్ధ ఇరానియన్ కవి సాది షిరాజీ రాసిన ప్రసిద్ధ పర్షియన్ కవిత బని ఆడమ్ నుండి ఒక ఉల్లేఖనం కూడా ఉంది. "మానవులు అంతా ఒక్కటే, ఒకే సారాంశం, ఆత్మను సృష్టించడంలో, ఒక సభ్యుడు బాధతో బాధపడుతుంటే, ఇతర సభ్యులు అసౌకర్యంగానే ఉంటారు" అని కవితలో ఉంది.

## భారత్‌తో పోరాడేందుకు పాకిస్థాన్‌కు ఆయుధాన్ని ఇచ్చిన చైనా!



**న్యూఢిల్లీ,ఏప్రిల్26 :** పహల్గామ్ దాడి తర్వాత పెరుగుతున్న భారత్-పాక్ ఉద్రిక్తతల మధ్య, పాకిస్తాన్ చైనా నుండి 100కి పైగా పీఎల్ -15 లాంగ్ రేంజ్ ఎయిర్-టు-ఎయిర్ క్షిపణులను అందుకుంది. ఈ ఉద్రిక్తత ఎప్పుడైనా పెద్ద యుద్ధంగా మారవచ్చని వార్తలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే దొంగచాటుగా సాయంతో చేస్తోంది డ్రాగన్ కంట్రీ. ఈ క్షిపణుల గరిష్ట పరిధి 200 కిలోమీటర్లు. ఇది మునుపటి పీఎల్ -12 కంటే చాలా ఎక్కువ, ఇది జెఎఫ్-17తో పాటు 100 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంది.

మీడియా కథనాల ప్రకారం, పాకిస్తాన్ వైమానిక దళం పీఎల్ -15 ఎయిర్-టు-ఎయిర్ క్షిపణిను జెఎఫ్-17 థండర్ బ్లాక్-3తో అనుసంధానించింది. -10ఈడబ్ల్యూవిఆర్ఎం హెచ్ఒబిఎస్ సామర్థ్యం గల క్షిపణిని రెక్కల కొనలపై కూడా చూడవచ్చు. ఉద్రిక్తత మధ్య, పాకిస్తాన్ విదేశాంగ మంత్రి, చైనా దౌత్యవేత్తలతో సమావేశమయ్యారు. విదేశాంగ మంత్రి చైనాకు కృతజ్ఞతలు తెలిపారు. చైనా రాయబారి జియాంగ్ జైడాంగ్ శనివారం(ఏప్రిల్ 26) పాకిస్థాన్ ఉప ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి సెనేటర్ మొహమ్మద్ ఇషాక్ దార్‌ను కలిశారని పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ తన అధికారిక ఖాతా ద్వారా తెలియజేసింది. పాకిస్తాన్ చైనా మధ్య అన్ని వాతావరణ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పునరుద్ఘాటిస్తూ, రెండు వైపులా ఉద్భవిస్తున్న ప్రాంతీయ పరిస్థితిపై అభిప్రాయాలను పంచుకున్నారు. సన్నిహిత కమ్యూనికేషన్, సమన్వయాన్ని కొనసాగించడానికి ఇరు దేశాల నేతలు అంగీకరించారు.

భారతదేశంతో పోరాటంలో పాకిస్తాన్‌కు చైనా చాలా ముఖ్యమైన పాత్ర పోషించగలదు. ఆయుధాలను అందించడం నుండి అంతర్జాతీయ స్థాయిలో పాకిస్తాన్ వైపు తీసుకోవడం వరకు, ఐక్యరాజ్యసమితిలో చైనాకు వీటో అధికారం ఉన్నందున అది పాకిస్తాన్ వైపు కూడా తీసుకోవచ్చు. అందువల్ల, పాకిస్తాన్‌తో దాని సాన్నిహిత్యం భారతదేశానికి ఆందోళనలను పెంచుతుంది.

## రజతోత్సవ సభకు తరలిరావాలి

**- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యూత్ నాయకుడు సిరికొండ ప్రశాంత్**
**- కెటికె-8 ఇంక్లైన్ లో సింగరేణి కార్మికులను ఆహ్వానించిన ప్రశాంత్**



**గణపురం, ఏప్రిల్ 25 (పీపుల్స్ డైరీ) :** హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సింగరేణి కార్మికులు పండుగల తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యూత్ నాయకుడు సిరికొండ ప్రశాంత్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబరాల్లో భాగంగా శనివారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మండలంలోని బస్వరాజ్ పల్లి కేటీకే -8 ఇంక్లైన్ గనుల మీద సింగరేణి కార్మికులను కలుస్తూ రజతోత్సవ సభకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిరికొండ ప్రశాంత్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఏ ఒక్క హామీని కూడా సరిగా నెరవేర్చలేదన్నారు. ప్రజలంతా కేసిఆర్ పాలనను కోరుకుంటున్నారని,గతంలో కెసిఆర్ చేసిన అభివృద్ధిని వ్యవసాయ పనుల వద్ద చర్చించుకుంటున్నారన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో మహా నాయకుడు కేసీఆర్ సీఎం పదవి చేపట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, బంగారు తెలంగాణగా మార్చాడన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధినే..రాష్ట్రంలో కనబడుతుందన్నారు. రాష్ట్రసాధన ధ్యేయంగా,రాష్ట్ర ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఆవిర్భవించిన బీఆర్ఎస్‌పార్టీ రజతోత్సవ సభకు సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిబిజికేఎస్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి



**కేసముద్రం,ఏప్రిల్26(పీపుల్స్‌డైరి)** ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మే డేను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి సారథి పిలుపునిచ్చారు. శనివారం కేసముద్రం మండలంలోని పెద్ద మోరి తండలోని కొత్తూరు సిపిఐ మండల సమితిసమావేశం జరిగింది. ఈ సందర్భంగా బి.విజయసారథి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు వత్తాసు పలుకుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఊడిగం చేస్తుందన్నారు. అనేకసంవత్సరంనుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు, యాజమాన్యాలకు తొత్తుగా మారింది అన్నారు.రైతు వ్యతిరేక చట్టాన్ని తీసుకొచ్చి రైతులను తన భూముల్లోనే కూలిగా మార్చే విధానాలను తెచ్చిందన్నారు. మేడే స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం అనుసరించే విధానాలపై ఐక్యంగా ఉద్యమ చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిమండల కార్యదర్శి చొప్పరిశేఖర్ మండల సహాయ కార్యదర్శి మందభాస్కర్,ఎస్కే ఇమామ్, ఉపేందర్, సామ సారయ్య, సుధాకర్ గురువయ్య నరేందర్ నల్ల మాస వీరస్వామి రవి పాల్గొన్నారు.

## కోరే కనకమ్మకు పలువురు నివాళులు



**వరంగల్ ఏప్రిల్ 26** వరంగల్ నగరంలోని రైల్వే గేట్ ప్రాంతంలో శాంతినగర్ లోని కోరే కుమారస్వామి నివాసంలో కోరే కనకమ్మ 96 సంవత్సరాలు మృతి చెందారు వారి మరణం పట్ల కనకమ్మ మృతదేహానికి వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ కుసుమ సతీష్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులు మొగిలి చంద్రమౌళి కోశాధికారిఅల్లేసంపత్ కార్పొరేటర్లు మరుపల్లి రవి గుండేటి నరేందర్ బైరి నాగరాజు రాజన్న పలువురు హాజరై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకమ్మ కుమారులు కోరే కుమారస్వామి,వెంకటస్వామి రవీ, కోడళ్ళు పద్మ వెంకట లక్ష్మి లలిత కూతుర్లు కమలమ్మ మల్లికాంబ లక్ష్మీ సరోజన లత అల్లుళ్ళు కె కుమారస్వామి మండల రవి జిగురు రవీందర్ జిగురు శ్రీనివాస్ మండల నరసింహా రాములు కాలే రవీందర్ భక్తి శ్రీనివాస్ క్రరే రాజ్ కుమార్ కమలేష్ కనీష్ వేదాంత కంచ సారయ్య ఆకుతోట కన్వెన్షన్ అధినేత ఆకుతోట రాజ్ రమేష్ సిద్దు మిత్ర బృందం కొంగోండి రమేష్ ముదిగిరిమహేందర్ వెంకట్ సమసి కుమారస్వామి ప్రవీణ్ మనుమండ్లు మనవరాలు కుటుంబ సభ్యులు కనకమ్మ భౌతిగాయానికి పలువురు పూలమాలవేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కనకమ్మ అంతిమయాత్ర చెన్నారావుపేట డప్పు కళాకారులచే అంతిమయాత్ర కొనసాగినది.

## రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలు



**ఆళ్ళపల్లి ఏప్రిల్ 26(పీపుల్స్ డైరీ)** ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడటంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన ఆళ్ళపల్లి మండలంలో శనివారం చోటు చేసుకుంది. ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి కె.వి.సంఘమిత్ర తెలిపిన వివరాల ప్రకారం..కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన ఇర్ప నాగేశ్వరరావు అనే వ్యక్తి నెల క్రితం వ్యక్తిగత కారణాలతో గుండాల మండలంలోని కోనేరుగూడెం గ్రామం సమీప బంధువుల ఇంటికి వెళ్లాడు.శనివారం తిరిగి కొత్తగూడెం వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయలు దేరాడు. మార్గమధ్యంలో ఆళ్ళపల్లి మండలంలోని అనంతోగు గ్రామం సమీపాన ఉన్న కిన్నెరసాని బ్రిడ్జిదగ్గరలో ద్విచక్రవాహనం అదుపుతప్పి పడటంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగేశ్వరరావుకు తీవ్రగాయాల య్యాయి. అటుగా వెళ్తున్న బాటసారులు 108కు సమాచారం ఇవ్వడంతో వచ్చిన ఆళ్ళపల్లి 108 వాహన సిబ్బంది క్షతగాత్రుడిని వెంటనే ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారని వైద్యాధికారి తెలిపారు. క్షతగాత్రుడు మద్యం సేవించి ఉన్నట్లు సూచనా ప్రాయంగా, కంటి పక్కన 7కుట్లు పడ్డాయని వైద్య సిబ్బంది వెల్లడించారు.

## ప్రలోభాలకు లొంగకుండా ఆడిట్ చేయాలి

**- ఆడిటర్ల శిక్షణలో డిఆర్‌డిఓ నరేష్**



**గణపురం,ఏప్రిల్26(పీపుల్స్‌డైరీ):** మండలంలో మహిళా సంఘాల ద్వారా రుణాలు పొందిన వాటిలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఆడిట్ చేయాలని డిఆర్‌డిఓపిడి నరేష్ అన్నారు. శనివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మహిళా సంఘాల రుణాలు తీసుకున్న వాటిపై ఆడిట్ చేసేందుకు సిఆర్‌పిలు రాగా వారికి శిక్షణ ఇచ్చి సమాచార పత్రం అందించారు. ఈసందర్భంగా మండలంలో తీసుకున్న రుణాలపై క్షుణ్ణంగా ఆడిట్ చేయాలన్నారు. కార్యక్రమంలో డిపిఎం సోమయ్య, సీబీఓ ఆడిటర్ సతీష్, ఏపిఎం ఇమామ్, ఎంఎస్ అధ్యక్షురాలు ముదురు కోళ్లసరిత,సిసి శకుంతల, వివో ఏలు పాల్గొన్నారు.

## అంగన్ వాడీలో అక్షరాభ్యాసం



**గణపురం,ఏప్రిల్26 (పీపుల్స్ డైరీ):** గణపురం బసరాజుపల్లి మేరపల్లి అంగన్వాడి సెంటర్లలో శనివారం అక్షరాభ్యాసం నిర్వహించారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ సెటర్ల-3లో శనివారం అక్షరాభ్యాస కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి విజేందర్ హాజరయ్యారు. (ఈ సి సి ఇ) డే సందర్భంగా తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలకుఅక్షరభ్యాసం.గ్రాడ్యుయేషన్‌డేనిర్వహించారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ ...అంగన్‌వాడి సెంటర్‌లో బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పిల్లల ఇందిరా, నారగాని వెంకటరమణ, బి తిరుపతమ్మ, రాణి, అన్నపూర్ణ, శ్రావణి, దేవకమ్మ,ఏఎన్‌ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## పాత్రికేయ మిత్రునికి ఆర్థిక సహాయం అందించిన తోటిపాత్రికేయ మిత్రులు



**కమలాపూర్ ఏప్రిల్ 26( పీపుల్స్ డైరీ)** తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయు) కమలాపూర్ మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రగతి దిన పత్రిక రిపోర్టర్ పెండెం రాజేంద్ర ప్రసాద్ కి మాతృవియోగం జరిగింది. ఈ సందర్బంగా టీజేయు సభ్యులు పరామర్శించారు. ఈ సందర్బంగా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డా,, మౌటం కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ప్రెస్ క్లబ్‌లో ఎవరికి ఆపద వచ్చినా అందుబాటులో ఉంటామని ఆయన అన్నారు. మన ప్రగతి రిపోర్టర్ రాజేంద్రప్రసాద్‌కి మాతృ వియోగం జరగడం బాధాకరమని ఆమె ఆత్మకి శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని రాజేంద్ర ప్రసాద్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల నాగరాజు కార్యదర్శి వెంగళ విజయ్, సహాయ కార్యదర్శి జూపాక విక్రం, మండల సహాయ కార్యదర్శి ఎం, డీ. సందాని, సహాయ కార్యదర్శి పుల్ల సందీప్, సభ్యులు ఎర్రం రంజిత్,కుమ్మరి ప్రకాష్,ఎలిమి ఎలాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

**ఆళ్ళపల్లి,ఏప్రిల్26(పీపుల్స్‌డైరీ)** ఈనెల 27 వ, తేదీన వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆళ్ళపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పాయం నరసింహారావు శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు రాష్ట్ర సాధన లక్ష్యంగా 24 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ పురుడొకుందన్నారు ప్రజల ఆకాంక్షకులకు అద్దంపడుతు తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన నాయకత్వం కేసీఆర్ ది అన్నారు 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పినపాక నియోజకవర్గం ఆళ్ళపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు కోరారు,

# ఆధార్ తరహాలో భూకమతాలకు భూధార్ సంఖ్య కేటాయింపు

**ఏటా భూ రికార్డుల ఆధునీకరణ...రైతులకు ఉచిత న్యాయ సేవలు**
**భూభారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ వెల్లడి**



**నిజామాబాద్,ఏప్రిల్,26(పీపుల్స్‌డైరీ)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి (ఆర్.ఓ.ఆర్ -2025) నూతన చట్టం ద్వారా భూ వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం ఆధార్ తరహాలోనే భూ కమతాలకు భూధార్ నెంబర్లను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.నిర్దిష్ట గడువులోపు భూ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు ఈ చట్టం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.నిజామాబాద్ జిల్లా మాక్లూర్, నందిపేట, ఆర్మూర్ మండల కేంద్రాలలో శనివారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై భూభారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు.ఇదివరకు అమలులో ఉన్న ధరణితో పోలిస్తే, రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందు పరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని అన్నారు. భూధార్ నెంబర్ కేటాయిపు వల్ల భూ ఆక్రమణలకు, అనవసర వివాదాలకు అవకాశం ఉండదని, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు, భరోసా లభిస్తుందని అన్నారు. భూముల రికార్డులలోని పొరపాట్లను పరిష్కరించేందుకు ధరణిలో అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా అలాంటి సమస్యలు పరిష్కరించుకునే వెసులుబాటు కల్పిస్తూ నూతన చట్టంలో అవకాశం కల్పించారని తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వాటిని తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలలో పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మే, జూన్ మాసాలలో గ్రామాల వారీగా అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆ అర్జీలను 60 రోజుల వ్యవధిలో పరిష్కరిస్తారని సూచించారు. ఒకవేళ రైతులు సంతృప్తి చెందకపోతే కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. గతంలో ధరణి వల్ల భూ వివాదాల పరిష్కారం కోసం సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. కానీ భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ, రెవెన్యూ కోర్టుల వల్ల చాలా వరకు భూ సమస్యలు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని అన్నారు. రెండంచెల అప్పీలు వ్యవస్థతో పాటు సీసీఎల్ఏకు రివిజన్‌అధికారాలు కల్పించారని సూచించారు. అప్పీలు చేసుకున్న చిన్న, సన్నకారు, పేద వర్గాల వారికి ఉచిత న్యాయ సేవలు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో రికార్డులు చూసి రిజిస్ట్రేషన్లు చేసేవారని, కొత్త ఆర్ఓఆర్ చట్టంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమగ్రవిచారణ జరిపిన తరువాతనే రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల్లో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాపు) పొందుపరుస్తారని వివరించారు.ఈచట్టంలోనివాసస్థలాలు, గ్రామ కంఠం, ఆబాది స్థలాలు, వ్యవసాయేతర భూముల వివరాలను కూడా పొందుపరుస్తు న్నట్లు పేర్కొన్నారు. సుదీర్ఘ కాలం నుంచిపెండింగ్‌లో ఉన్నసుమారు 9లక్షల సాదాబైనామా దరఖాస్తులకు భూభారతిచట్టం ద్వారా క్రమబద్ధీకరించుకునే అవకాశం ఏర్పడిందని, హైకోర్టు విధించినస్టేఉత్తర్వులు తొలగిన మీదటవీటిని క్రమబద్ధీ కరించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు. ప్రతీ సంవత్సరం డిసెంబర్ 31న రికార్డుల ఆధునీకరణ చేస్తారని అన్నారు. భూ సమస్యలు ఉన్నరైతులుభూభారతిచట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈనూతన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ .. 17రాష్ట్రాలలో నిపుణులు సమగ్ర అధ్యయనంచేసి, అన్నిరకాల భూసంబంధిత సమస్యల పరిష్కారానికి ఉపయుక్తంగా ఉండేలా ప్రభుత్వం భుభారతి నూతన చట్టం రూపొందించిందని తెలిపారు. ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. అప్పుడు కేవలం భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్‌కి ఉండేదని, నూతన చట్టంతో అధికార వికేంద్రీకరణ జరిగి కింది స్థాయి అధికారులకు కూడా అధికారాలు కల్పించారని తెలిపారు. ఏవైనా భూసమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు.నిర్ణీతగడువులోపు దరఖాస్తులను పరిష్కరిస్తారన్నారు.ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచిసలహాలుసూచనలు స్వీకరించారు.ఈ సదస్సులలో నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, మార్కెట్ కమిటీలు, పీఏసీఎస్ చైర్మన్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధానిలో మలి విడత భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్దం..!



**అమరావతి,ఏప్రిల్26(పీపుల్స్‌డైరీ) :** నవ్యాంధ్ర రాజధానిని నభూతోన భవిష్యత్ అన్న రేంజ్‌లో నిర్మిస్తామంటోంది కూటమి ప్రభుత్వం. ప్రధాని మోదీతో అమరావతి రీ లాంచ్‌కు ప్లాన్ చేసిన ఏపీ సర్కార్ రూ.77వేల కోట్ల పనులు ప్రారంభించేందుకు సిద్ధమైంది.ఈ నేపథ్యంలోనే రాజధానిలో రెండో విడత భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్దమైంది. భూ సమీకరణ విధానంలో భూములు ఇచ్చేందుకు సిద్దమైన గ్రామాల్లో సభలు నిర్వహిస్తుంది. మరో పది వేల ఎకరాలను మలి విడతలో సమీకరించుకునేందుకు ఆయా గ్రామాల్లో ప్రాధమిక సమావేశాలను పూర్తి చేసింది. అమరావతి మండలంలోని మూడు గ్రామాల సభల్లో భూములు ఇచ్చేందుకు సిద్దమే అంటూనే పలు సమస్యలను ప్రభుత్వం ముందుంచారు. అత్యధికులు అభిప్రాయం ప్రకారమే ముందడగు వేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అంటుంది. అమరావతి రాజధాని నిర్మాణం కోసం గతంలో ముప్పై నాలుగు వేల ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. ఆ భూముల్లో అభివృద్ధి పనులు కూటమీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఊపందుకున్నాయి. ఇదే సమయంలో రాజధానిలో రైల్వే లైన్ ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్డు, పోలవరం, బనకచర్ల ప్రాజెక్టల కోసం అమరావతి మండలంలోని పలు గ్రామాల్లో భూసేకరణ చేయాల్సి ఉంది. అయితే అమరావతి మండలంలోని వైకుంఠపురం, యండ్రాయి, పెద మద్దూరు, కర్లపూడి గ్రామాల్లో రైతులు భూములిచ్చేందుకు ముందుకొచ్చారు. ఈ క్రమంలోనే రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిం చింది. ఈ నాలుగు గ్రామాల్లో కలిసి పది వేల ఎకరాల భూమి ఉంది. వీటిల్లో వైకుంతపురం, యండ్రాయి, పెద మద్దూరు గ్రామాల్లో గ్రామ సభలు పూర్తయ్యా యి. అత్యధిక శాతం మంది రైతులు భూమిలిచ్చేందుకు సిద్ధంగానే ఉన్నట్లు చెప్పారు. ఈ గ్రామ సభల్లో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తో పాటు సత్తెనపల్లి ఆర్డివో రమాకాంత్ రెడ్డి పాల్గొన్నారు.భూసేకరణ విధానం లో భూములిస్తే రైతులు నష్టపోతారని భూ సమీకరణ విధానంలో పొలాలు అప్పగిస్తే మేలు జరుగుతుందన్న అభిప్రాయాన్ని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వ్యక్తం చేశారు. అయితే రాజధాని అవసరాల కోసం భూములిచ్చేందుకు తాము సిద్దంగానే ఉన్నామని, తమ డిమాండ్స్ కూడా ప్రభుత్వం విని పరిష్కారం చూపాలని రైతులు అధికారులతో చెప్పారు. గ్రామకంఠం నుండి 500మీటర్ల వెలుపలనే భూ సమీకరణ చేయాలన్నారు. రోడ్డు వెంట భూముల అధిక విలువైనవని వాటికి రాజధానిలో ఇచ్చిన జరీబు భూముల ప్యాకేజ్ ఇవ్వాలన్నారు. తమకు కోర్ క్యాపిటల్లోనే భూ కేటాయింపులు ఉండేలా చూడాలన్నారు. వైకుంతపురంలో ఇనాం భూముల సమస్యను ముందుగా పరిష్కరించి ఆ తర్వాతే భూ సమీకరణ చేయాలని కొంతమంది సూచించారు. మొత్తం మీద రైతుల నుండి సానుకూలత వ్యక్తం కావడంతో ప్రభుత్వం ముందడుగు వేయనుంది. ఈ నాలుగు గ్రామాల ద్వారానే దాదాపు పదివేల ఎకరాల భూమి ప్రభుత్వానికి సమకూరనుంది. అయితే రెండో విడతలో భాగంగా ఏకంగా నాలుగు వేల ఎకరాలు సేకరించాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఆయా గ్రామాల రైతులు ఇప్పటి నుండే చర్చించుకుంటున్నారు.

## హైదరాబాద్‌లోనే అతి ఎత్తైన భవనం ఎక్కడుందో తెలుసా..?



**హైదరాబాద్ ఏప్రిల్26(పీపుల్స్‌డైరీ)** ఈ ప్రపంచంలో ఎత్తైన బిల్డింగ్.. దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫా అని చాలామందికి తెలుసు. మరి భారత్‌లో ఎత్తైన బిల్డింగ్ ఏది అంటే.. చాలామందికి తెలియకపోవచ్చు. ముంబైలోని ఇంపీరియల్ టవర్-1, టవర్-2 దేశంలో ఎత్తైన బిల్డింగ్స్‌గా ఖ్యాతి గడించాయి. మరి మన తెలంగాణ కేపిటల్ హైదరాబాద్‌లో ఎత్తైన బల్డింగ్ ఏదో తెలుసా..?.ఈ ప్రశ్నకు నూటికి 99 మందికి సమాధానం తెలియదు. ఆ ఆన్సర్ మేం పట్టుకొచ్చేశాం.హైదరాబాద్ సిటీలో అత్యంత ఎత్తైన బిల్డింగ్ కోకాపేట్‌లో సాస్?క్రౌన్ పేరుతో తుదిమెరుగులు దిద్దుకుంటుంది. ఇదే నగరంలోనే ఇప్పటి వరకు నిర్మించిన అత్యంత ఎత్తైన బిల్డింగ్. ఇంకా చెప్పాలంటే.. తెలంగాణలోనే అతి ఎత్తైన బిల్డింగ్‌గా గుర్తింపు పొందింది. ఏకంగా 57 అంతస్థుల్లో 4.5 ఎకరాల విస్తీర్ణంలో నివాస భవనంగా దీని నిర్మాణం జరిగింది. పైన ఫ్లోర్ నుంచి చూస్తే.. సగం హైదరాబాద్ కనిపిస్తుంది. కింద నిలబడి చూస్తేఆఖరిఫ్లోర్ ఎక్కడుందో జాడ కూడా దొరకదు.ఈ పెద్ద భవనం హైదరాబాద్ నగరానికి ఒక ఐకానిక్ ల్యాండ్ మార్క్‌గా నిలవనుంది. అయితే ఈ భారీ బిల్డింగ్‌లో ఒక అంతస్తుకు ఒక ఫ్లాట్ మాత్రమే ఉండటం మరో విశేషం. అయితే నగరవ్యాప్తంగా ఇంకా ఇలాంటి భారీ బిల్డింగ్‌లు ఇంకొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. 62 అంతస్థులు మరో భవనం అనుమతులు పొందే దశంలో ఉంది. దాని నిర్మాణం పూర్తయితే.. 57 అంతస్థుల భవనం రికార్డు బ్రేక్ అవుతుంది.

## మేలో రాష్ట్రానికి కేంద్ర మంత్రి గడ్కరీ! తెలంగాణలో పలు ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపన



**న్యూఢిల్లీ,ఏప్రిల్26 :** వచ్చే నెల మేలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణలో పర్యటించనున్నారు. మే 5న కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి.కిషన్ రెడ్డితో కలిసి రాష్ట్రంలో పలు బహుళ అభివృద్ధి ప్రాజెక్టలకు శంకుస్థాపన చేయనున్నారు. ఆదిలాబాద్, హైదరాబాద్‌లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రూ.5,413 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. ఆదిలాబాద్‌లో రూ.3,694 కోట్ల విలువైన 123 కి.మీ రహదారి ప్రారంభించనున్నారు. అలాగే రూ.168.47 కోట్ల విలువైన 8.1 కి.మీ. రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. హైదరాబాద్‌లో రూ.895.64 కోట్ల విలువైన 22.57 కి.మీ రహదారి ప్రారంభించనున్నారు. రూ.657.27 కోట్ల విలువైన 20.87 కి.మీ రహదారికి శంకుస్థాపన చేయనున్నారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సూత్రప్రాయంగా హైదరాబాద్ ప్రాంతీయ రింగ్ రోడ్డు (దక్షిణ భాగం)ను జాతీయ రహదారిగా ప్రకటించడానికి అంగీకరించింది. రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం భూమిని కలిగి ఉంటుంది. సముపార్జన ఖర్చు, నిర్మాణ వ్యయం దాదాపు రూ.13,000 కోట్లుగా అంచనా వేశారు. భూసేకరణ ఖర్చులో 50 శాతం దాదాపు రూ.2,230 కోట్లుగా అంచనా వేశారు. కిషన్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు ముందస్తు ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య అంచనా కమిటీ (పిపిపిఎసి), క్యాబినెట్ ఆమోదం "హైదరాబాద్ ఉత్తర వైపున ఉన్న గ్రీన్‌ఫీల్డ్ ప్రాంతీయ ఎక్స్‌ప్రెస్ హైవే (%ఎ===-చీా%)" కోసం ఆర్థిక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేయాలని అభ్యర్థించారు. 50 శాతం %బాూ% ఖర్చుతో సహా ప్రాజెక్ట్ మొత్తం నిర్మాణ వ్యయం దాదాపు రూ.18,772 కోట్లు అంచనా వేశారు. అదనంగా, ఐకానిక్ కేబుల్ బ్రిడ్జితో సహా రూ.4,891 కోట్ల విలువైన రాబోయే హైవే ప్రాజెక్టులను రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఆమోదించింది.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
ఆదివారం, 27 ఏప్రిల్ 2025
సంపుటి : 15, సంచిక : 02


# పశు వైద్యుల సేవలు చాలా గొప్పవి

## ప్రపంచ పశువైద్య దినోత్సవంలో పాల్గొని, రక్తదానం చేసిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్







**ఖమ్మం, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** పశు పాలకులకు మార్గదర్శకులుగా, మూగ జీవాల పాలిట ప్రాణ దాతలుగా, జీవవైవిధ్యంలో కీలక పాత్ర పోషించే పశువైద్యుల సేవ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే నని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం స్థానిక డిపిఆర్సీ భవనంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పశువైద్య దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, అక్కడ ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరంలో కలెక్టర్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ... మానవాళికి ప్రత్యక్షంగా ఉపయోగపడే పశువుల ఆరోగ్యానికి పశువైద్యులు, పశువైద్య శాస్త్రవేత్తలు అందిస్తున్న బహుళసేవలను మననం చేసుకునేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని ప్రపంచ పశువైద్య దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. మన దేశంలో గ్రామీణ ప్రజల ముఖ్య జీవనాధారం వ్యవసా యమని, దీంతోపాటు పశుపోషణ వారి మనుగడలో కీలకమైనదని అన్నారు. వ్యవసాయంతో పాటు, వ్యవసాయ ఆధారిత పనులు చేసే సాంప్రదాయం మన దేశంలో ఉండేదని, వ్యవసాయంలో వాతావరణం, ఇతర ప్రతికూల పరిస్థితుల్లో నష్టం వస్తే రైతులు, పశుపోషణ, అనుబంధ రంగాలతో నిలద్రొక్కుకునే వారని తెలిపారు. బ్రిటిష్ వారు వచ్చాక, వాణిజ్య వ్యవసాయం వైపు మొగ్గుజూపి, స్థానిక వ్యవసాయాన్ని నాశనం చేసి, సాంప్రదాయం మెల్ల మెల్లగా తగ్గుతూ వచ్చిందని అన్నారు. ఆహార భద్రతను నిర్ధారించడం, జూనోటిక్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడం, జంతువుల ఆరోగ్యం, శ్రేయస్సు ను ప్రోత్సహించడంలో పశు వైద్య నిపుణుల గొప్ప బాధ్యతను గుర్తించడం కోసం ఈరోజు వేదికగా ఉంటుందన్నారు. పశువైద్యులు చేసే పని ఎంత ముఖ్యమో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమాజాన్ని పశుసంవర్ధక శాఖ కాపాడుతుందని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉన్న మూగజీవాలపై పశువైద్యులు చూపే దయ, కరుణ, మిగతా వారిలో ఉంటే, గొడవలు, కోపాలు సమాజంలో వుండేవి కావన్నారు. వ్యవసాయం, సమాజాన్ని ఆదుకునే శాఖకు రైతుల తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. పశుసంవర్ధక శాఖను ఆదుకునే బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని, గ్రామీణ పశుకేంద్రాల్లో టాయిలెట్ల నిర్మాణం చేస్తామని, కావాల్సిన పరికరాలను అందజేస్తామని కలెక్టర్ అన్నారు. ప్రపంచం లో వ్యవసాయం సబ్సిడీలపై ఆధారపడి వున్నదని, వ్యవసాయ అనుబంధ రంగాలకు మన దేశంలో ఊతం ఇచ్చి, అభివృద్ధి పరిస్తే, ప్రపంచంలో వ్యవసాయంతో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశం నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా.కె.వెంకటనారాయణ, జిల్లాలో పశు సంవర్ధక శాఖ పరిస్థితి, చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకుని పశువైద్యులు ప్రతిజ్ఞ చేశారు. అంతకు ముందు జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి కి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకొని చేపట్టిన రక్తదాన శిబిరంలో పశువైద్యులతో పాటు, జిల్లా కలెక్టర్ కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా.పురంధర్, పశువైద్య శాఖ సహాయ సంచాలకులు డా.శ్రీరమణి, రాష్ట్ర పశువైద్యుల సంఘం అధ్యక్షులు డా.రమేష్ బాబు, పశువైద్య అధికారుల సంఘం అధ్యక్షులు డా.శ్రీనివాస శెట్టి, ఏడి లు డా. కిషోర్, డా.ప్రదీప్, డా.ఉపేందర్, డా.రాజా, వెటర్నరీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**కామేపల్లి, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ జిల్లా ఎలకతుర్తిలో ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కామేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య కోరారు. శనివారం కామేపల్లిలో ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని,ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,ప్రజా ప్రతినిధులు, అభిమానులు, సానుభూతిపరులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు మల్లెంపాటి శ్రీనివాసరావు,సామా మోహన్ రెడ్డి,తీర్థాల చిదంబరావు,వడియాల కృష్ణారెడ్డి,కాట్రాల రాంబాబు, మూడ్ కృష్ణ ప్రసాద్,భట్టు శంకర్ నాయక్,కొనకంచి శంకర్,అజ్మీర రాజు, చిప్పలపల్లి శ్రీనివాసరావు, కన్నమాల రాంబాబు,ఆధూరి ప్రసాద్,బత్తుల వెంకటస్వామి, బత్తుల పుల్లయ్య,దేవేండ్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డి గోపాల్ రెడ్డిని సత్కరించిన జావీద్



**కామేపల్లి, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ):** రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డిని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జావిద్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలోని గోపాల్ రెడ్డి నివాస గృహంలో జావిద్ కలిసి గోపాల్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సంద ర్భంగా జావిద్ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ శాఖలో రైతు కమిషన్ డైరెక్టర్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు దమ్మలపాటి సత్యనారాయణ,గుజ్జర్లపూడి రాంబాబు,మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య,చామంతుల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభను విజయవంతం చేద్దాం..



**కామేపల్లి, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** హనుమకొండ జిల్లా ఎలకతుర్తిలో ఈనెల 27న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కామేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ బట్టు శంకర్ నాయక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం కామేపల్లి మండలం జోగూ డెంలో రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాల ని కోరుతూ సభపోస్టర్ల ను గోడలకు అతికించారు. పార్టీ జెండా కోసం దిమ్మె నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భం గా శంకర్ నాయక్ మాట్లాడుతూ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ సూచన మేరకు అన్ని గ్రామాల్లో పోస్టర్లను అతికించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని, ఆరు గ్యారెం టీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు,ప్రజా ప్రతినిధులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,తీర్థాల చిదంబరావు,మల్లెంపాటి శ్రీనివాసరావు,వడియాల కృష్ణారెడ్డి,సామా మోహన్ రెడ్డి,కాట్రాల రాంబాబు, మూడ్ కృష్ణ ప్రసాద్,జాటోత్ జాయ్ లూసీ,కొనకంచి శంకర్,అజ్మీర రాజు,చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆధురి ప్రసాద్,కన్నమాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలి



**ఏన్కూర్, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఏన్కూర్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకుల తో కలిసి లకావత్ గిరిబాబు జెండాను ఎగరవేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పల్లెల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు చేరాయని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారం లోకి వచ్చి వాటి అమలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో స్పష్టమైన వ్యతిరేకత కనిపిస్తుందని పేర్కొన్నారు. 27న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండల నాయకులు భుక్యా వినోద్ కుమార్, పొన్నం హరికృష్ణ, రేపల్లెవాడ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భూక్యా ధర్మ, యువజన పార్టీ అధ్యక్షులు ఎస్కే బాజీ, ఏన్కూర్ మండల మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, కాకటి దావీద్, పమ్మి శ్రీకాంత్, భూక్యా రాజేష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్ఓఆర్-భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**కొణిజర్ల(ఖమ్మం), ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్.ఓ.ఆర్. భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కొనిజర్ల మండల కేంద్రంలోని శ్రీరామ కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... భూమి స్వభావం, కొలతలు, ఎక్కడ ఉంది తేలితేనే భూ సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని, వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. 1910 నుంచి 1930 వరకు నైజాం కాలంలో భూ సర్వే జరిగిందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం సర్వేతోనే సాధ్యం అవుతుందని, భూ సర్వేను భూ భారతి చట్టంలో పొందుపర్చడం జరిగిందని అన్నారు. జి.పి.ఎస్. సాంకేతికతతో కూడిన యంత్రాలతో సర్వే చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి సర్వేయర్లను కేటాయించి సర్వే పూర్తి చేస్తామని, మండలంలో సర్వేయర్ సర్వే సరిగా జరిగినట్లు ధృవీకరణ జరుపుతారని అన్నారు. భూమి కొలత లు, ఎక్కడ ఉందో తెలిసిన తర్వాత యాజమాన్య హక్కు తేల్చాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో సుమారు లక్ష పైగా సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీరికి పట్టాలు అందించేందుకు భూ భారతి చట్టంలో సౌలభ్యం కల్పించామని అన్నారు. వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేసే ముందు తప్పనిసరిగా కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ చేయాలని, తర్వాత మాత్రమే భూ హక్కుల బదలాయింపు జరగాలని కొత్త చట్టంలో చేర్చుకు న్నామని, దీని వల్ల వివాదాలకు తావు లేకుండా ఉంటుందని అన్నారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునేందుకు గతంలో సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండే దని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ కోర్టులను ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ సంద ర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ... రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. కార్యక్రమంలో కొనిజర్ల మండల తహసీల్దార్ రాము, ఎంపిడివో రోజారాణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## విశ్వసనీయతకు కేరాఫ్ పీపుల్స్ డైరీ

**కరకగూడెం, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** పీపుల్స్ డైరీ దిన పత్రిక ప్రారంభించి 4 వసంతాలు పూర్తి చేసుకొని, 5వ వసంతంలోకి అడుగు పెడుతున్న క్రమంలో కరకగూడెం ఎంపీడీఓ దేవ వర కుమార్ చేతుల మీదుగా "పీపుల్స్ డైరీ" డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను చురగొంటు " పీపుల్స్ డైరీ " దిన పత్రిక దూసుకెల్లడం గర్వించదగ్గ విషయమని అన్నారు. నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ప్రజా సమస్యలు పరిష్కారానికి చొరవ చూపుస్తూ ప్రజల మన్నలను పొందుతున్న ఏకైక దిన పత్రిక పీపుల్స్ డైరీ అని అయన తెలిపారు. ఆర్థిక స్తోమత లేక అనారోగ్యం బారిన పడిన తమవారికి ఆపరేషన్ చేయించుకోలేని పరిస్థితిలో పీపుల్స్ డైరీ పత్రిక ద్వారా సమస్యను వెలుగులోకి తెచ్చి ఆర్థిక సహాయం అందేలా సహాయపడుతుంది అని ఇలాగే, దినదిన అభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అనంతరం స్థానిక ఎస్ఐ పివి నాగేశ్వరరావు పీపుల్స్ డైరీని అందజేశారు. ఈ సందర్బంగా పీపుల్స్ డైరీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మారుతీ, రైటర్ దుర్గా, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి



**కరకగూడెం, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే భారీ బహిరంగ సభను కరకగూడెం మండల వ్యాప్తంగా తెలంగాణ స్ఫూర్తిని చాటుదాం అనే నినాదంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు సారద్యంలో కరకగూ డెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య ఆధ్వర్యం లో కరకగూడెం మండలంలోని అభిమానులు బహిరంగ సభను విజయవంతం చేయుటకై కరకగూడెం మండల వ్యాప్తంగా..ఉన్నటు వంటి బిఆర్ఎస్ సైనికులు తెలంగాణ స్ఫూర్తితో అభిమానులు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు ఎంపీపీ జడ్పిటిసి సర్పంచులు ఉప సర్పంచ్లు కోపరేటివ్ డైరెక్టర్లు యువజన నాయకులు మహిళా నాయకులు సోషల్ మీడియా వారియర్స్ కార్యకర్తలు కరకగూడెం మండల వ్యాప్తంగా ఆయా గ్రామ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ జరుపుకొని అధిక సంఖ్యలో పాల్గొని భారసా పార్టీ 25వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సుభాషందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ రేపు ఉదయం 9:30 గంటలకు బయలుదేరాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య కోరారు.

## సెలవులకు ఊరెళ్తున్నారా..జరభద్రం!

### ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రికొత్తగూడెం, ఏప్రిల్ 26 (పీపుల్స్ డైరీ) :** వేసవి కాలం సెలవులు ప్రారంభంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. వేసవి సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవ డం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి. బ్యాగుల్లో బంగారు నగలు, డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com